జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 103 | హైదరాబాద్, జూన్ 27 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## సోలాపూర్‌కు కేసీఆర్



మహారాష్ట్ర: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మహారాష్ట్ర పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం సోలాపూర్‌కు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన కోసం ఇవాళ ఉదయం హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో రెండు ప్రత్యేక బస్సులు, భారీ కార్ల కాన్వాయ్‌తో బయలుదేరి వెళ్లిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం ధారాశివ్ జిల్లా ఒమర్గాలో మధ్యాహ్నం భోజనం చేశారు. ఆ తర్వాత సాయంత్రం సోలాపూర్‌కు చేరగా.. ముఖ్యమంత్రికి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ రాత్రి సోలాపూర్‌లోనే బస చేయనున్నారు.మంగళవారం ఉదయం 8 గంటలకు పండరీపురానికి బయలుదేరి వెళ్తారు. అక్కడ రుక్మిణీ సమేత విఠేశ్వరస్వామివారిని దర్శించుకుంటారు. ఆ తర్వాత సోలాపూర్ జిల్లా సర్కోలి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా నేత భగీరథ్ బాల్కే సహా పలువురు నాయకులు సీఎం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతారు. ఆ తర్వాత ధారాశివ్ జిల్లాలో కొలువుదీరిన శక్తిపీఠమైన తుల్జాభవానీ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేస్తారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు. సీఎం పర్యటన నేపథ్యంలో మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలు భారీ ఏర్పాట్లు చేశారు. సీఎం వెంట మంత్రులు, ఎమ్మెల్యే, సీనియర్ బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

## ఉప్పల్ స్కై వాక్‌ను ప్రారంభించిన కేటీఆర్

మేడిపల్లి, జూన్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా హైదరాబాద్ నగరంలో స్కై వాక్ ల నిర్మాణం చేపడుతున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం ఉప్పల్లో రూ 35 కోట్ల వ్యయంతో నిర్మించిన స్కై వాక్, శిల్పారామంలో కన్వెన్షన్ హాల్ ను కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిలతో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఉప్పల్ చౌరస్తాలో నాగోల్, వరంగల్, హబ్సీగూడ వైపు నుండి వచ్చే వాహనాల రద్దీ వల్ల పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళు. ఈ చౌరస్తాలో



స్కై వాక్ నిర్మాణం వల్ల పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు వీలుగా ఉందని తెలిపారు. ఈ స్కై వాక్ ను మొత్తం 660 మీటర్ల నిర్మాణంలో వృద్దులు, వికలాంగులకు ప్రత్యేకంగా లిఫ్ట్ సౌకర్యం, ఎక్సలేటర్ తో ఆరు ఎంట్రీలు, ఆరు ఎగ్జిట్ లతో హెచ్ ఎండిఏ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తొమ్మిది సంవత్సరాలలో సంపూర్ణ అభివృద్ధి సాధించిందన్నారు. గత ఉమ్మడి పాలనలో వృద్ధాప్య పింఛన్ రూ. 200 ఉండగా వాటిని తెలంగాణ ప్రభుత్వం రూ. 2016 చేసిందని, వికలాంగులకు రూ. 500 ఉండగా తెలంగాణ ప్రభుత్వం రూ. 4,000 లకు పెంచిందని, రేషన్ బియ్యం 25 కేజీల నుండి ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున అందరికీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో రూ. 453 కోట్లతో త్రాగునీటికి ట్యాంక్ లను, పైప్ లైన్ లను వేశామని, మిగతా 5 శాతం త్వరలో పూర్తి చేయనున్నామని తెలిపారు. హైదరాబాద్ లో పెరుగుతున్న కాలనీలు, అపార్ట్ మెంట్ లకు అన్నింటికీ త్రాగునీటి వసతి కల్పిస్తామని తెలిపారు.

(మిగతా 2లో..)

## ఎత్తిపోసేందుకు స్వర్ణ, సాత్నాల రెడీ..

### ఖరీఫ్ పంటలకు ఢోకా లేదు

హైదరాబాద్, : ఖరీఫ్ పంటకు సాగునీటి సమస్య రాకుండా నిర్మాణదశల్లో ఉన్న రిజర్వాయర్ల పనుల్లో వేగం పెంచి పనులు పూర్తి చేసేందుకు సాగునీటి పారుదల శాఖ శ్రమిస్తోంది. జిల్లాలవారిగా జలాశయాలు, ఎత్తిపోతల ప్రాజెక్టులు, చెటరువులను నీటి నిల్వకోసం సిద్ధంచేస్తోంది. వర్షాకాలంలో పూర్తి స్థాయిలో నీటినిల్వచేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. గత పాలకులు నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టులను పునరుద్ధరించి సాగునీటి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు కార్యచరణ ప్రణాళికకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది ఈ నేపథ్యంలో జలాశయాల పెండింగ్ పనులు పూర్తి చేసి వర్షాకాలం నీటిని జలాశయాల్లో నింపేందు పనుల్లో వేగం పెంచారు.



**సిద్ధమైన సాత్నాల ఎత్తిపోతల**

ఎగువప్రాంతాలకు నీటిని ఎత్తిపోసేందుకు ఆదులాబాద్ జిల్లా సాత్నాల ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు పూర్తి అయ్యాయి. జైనాథ్ మండలం కప్న గ్రామం దగ్గర సాత్నాల నదిపై రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. గతసమైక్య పాలకులు నిర్లక్ష్యంగావదిలిన పనులను ఇరిగేషన్ శాఖ పూర్తి చేసింది. రూ. 28కోట్ల 61 లక్షలతో గడువులోగా పనులు పూర్తి చేసి ప్రస్తుతం ఖరీఫ్ కు నీరు అందించేందుకు సిద్ధమైంది. అయితే ప్రస్తుత ఖరీఫ్ కాలంలో 18వేల ఎకరాలకు నీటి విడుదలకు పనులు పూర్తి అయ్యాయి. పంటకాలువలు, ప్రాజెక్టు పూడిక, సిమెంట్ పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమైంది.అయితే తొలుత రూ. 28కోట్ల 61 లక్షల వ్యయం కాగా ప్రస్తుతం పెరిగిన ధరలు, ప్రాజెక్టు ఆధునీకరణకోసం అంచెనా వ్యయాన్ని రూ. 80 కోట్లకు సవరించారు.

(మిగతా 2లో..)

## కాంగ్రెస్‌లో చేరికల జోష్..

### 35 మందితో లిస్టు రిలీజ్ చేసిన ఏఐసీసీ

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. పలువురు నేతలు వరుసగా ఢిల్లీకి క్యూకడుతున్నారు. పార్టీ హైకమాండ్‌ని కలిసి చేరికల విషయంలో స్పష్టత తెచ్చే యత్నం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన జూపల్లి కృష్ణారావు సోమవారం పార్టీ ముఖ్య నేత రాహుల్ గాంధీని కలిశారు. కాగా ఈ సాయంత్రం ఏఐసీసీ కూడా పార్టీలో చేరబోయే వారి జాబితాను రిలీజ్ చేసింది.కాంగ్రెస్ పార్టీలో మొత్తంగా 35 మంది చేరుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. ఇందులో తొలిపేరు జూపల్లి కృష్ణారావుది కాగా, 15 నెంబర్‌లో పొంగులేటి పేరు ఉన్నట్టు తెలుస్తోంది. వచ్చే ఆదివారం ఖమ్మం జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించి పార్టీలో చేరేందుకు పొంగులేటి యత్నిస్తున్నట్టు సమాచారం. దీనికి రాహుల్ గాంధీని ఆహ్వానించినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా పొంగులేటి, జూపల్లి బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌పై పలు విమర్శలు చేశారు.




## పశ్చిమబెంగాల్‌లో పంచాయతీ ఎన్నికల కోలాహలం..

### టీ స్టాల్‌లో టీ చేసిన సీఎం మమతాబెనర్జి



జల్పాయ్‌గురి: పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల కోలాహలం నెలకొన్నది. అధికార తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష భారతీయ జనతాపార్టీల మధ్య అక్కడ ప్రధాన పోటీ నెలకొని ఉంది. ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న ఆ రాష్ట్రంలో ఇప్పుడు వారి ప్రభావం అంతంత మాత్రంగానే ఉన్నది. ఇక కాంగ్రెస్ కూడా ఈ ఎన్నికలను పెద్దగా ప్రభావం చూపే అవకాశం లేదు. దాంతో టీఎంసీ, బీజేపీ శ్రేణులు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి.ప్రతిపక్ష నేత సువేంధు అధికారి నేతృత్వంలో బీజేపీ ప్రచారం సాగుతుండగా, టీఎంసీ ప్రచార బాధ్యతలను స్వయంగా ముఖ్యమంత్రే తన భుజస్కంధాలపై వేసుకున్నారు. అందులో భాగంగా ఇవాళ జల్పాయ్‌గురిలోని మాల్‌బజార్‌లో మమత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న ఓ టీ స్టాల్‌లో ఆమె టీ తయారు చేసి వడ్డించారు. కింది వీడియోలో ఆ దృశ్యాలను మీరు కూడా వీక్షించవచ్చు..



## కాషాయ అజెండాను అమలు చేస్తున్న గవర్నర్ : జేఎంఎం

రాంచీ : జార్ఖండ్ గవర్నర్ లక్ష్యంగా జార్ఖండ్ ముక్తి మోర్చా నేతలు విమర్శలు గుప్పించారు. గవర్నర్ పదవి హుందా తనాన్ని కాపాడుకోవాలని జేఎంఎం ప్రతినిధి మనోజ్ పాండే పేర్కొన్నారు. జార్ఖండ్ గవర్నర్ బీజేపీ అజెండాను నడివిస్తున్నారని దుయ్యబట్టారు. అన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు ఉన్నారని, వారు ఎవరైనా గ్రామాలను సందర్శిస్తున్నారా, జార్ఖండ్ గవర్నర్‌కు కూడా ప్రధాని కార్యాలయం నుంచి ఆదేశాలు వస్తున్నాయా అని పాండే ప్రశ్నించారు. జార్ఖండ్ ప్రజలు ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలని కోరుకుంటున్నారని అన్నారు. కాగా, గవర్నర్ వ్యవహారంపై జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ మాట్లాడుతూ గవర్నర్ మూడేండ్లుగా రాష్ట్రంలో ఉంటున్నారని, ఆయన ఎక్కడికి వెళ్లినా తాము నియంత్రించలేదని స్పష్టం చేశారు. గవర్నర్‌పై జేఎంఎం నేతలు చేసిన వ్యాఖ్యల గురించి తనకు తెలియదని వ్యాఖ్యానించారు.

## హిమాచల్ లో భారీ వర్షాలు..

### వరదల్లో చిక్కుకున్న పర్యాటకులు



హిమాచల్ ప్రదేశ్ : కురిసిన భారీ వర్షాలకు వరదలు సంభవించాయి. మండి జిల్లాలోని బాగిపుల్ ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాయి. ఈ వరదల్లో పర్యాటకులు, స్థానికులు సహా 200 మందికిపైగా ప్రజలు చిక్కుకుపోయినట్లు పోలీసులు తెలిపారు. ప్రశార్ సరస్సు సమీపంలో వరదలు సంభవించాయని.. దీంతో టూరిస్టులు వరదల్లో చిక్కుకుపోయినట్టు అధికారులు తెలిపారు.'మండి జిల్లాలోని బాగిపుల్ ప్రాంతంలో గల ప్రశార్ సరస్సు సమీపంలో వరదలు సంభవించాయి. ఈ వరదల్లో పర్యాటకులు, స్థానికులు సహా 200 మందికిపైగా ప్రజలు ప్రశార్ రోడ్డులోని బగ్గీ వంతెన సమీపంలో చిక్కుకుపోయారు. చంబా నుంచి వచ్చిన విద్యార్థుల బస్సు, పరాశర్ నుంచి తిరిగి వస్తున్న అనేక వాహనాలు వరదల్లో చిక్కుకుపోయాయి. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాం. అదేవిధంగా రాష్ట్రంలోని పండో-మండి జాతీయ రహదారిలో ఛార్మిలే నుంచి సత్మిలే మధ్య చాలా చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో, జాతీయ రహదారిని మూసేశాం. ఆ రహదారిని తిరిగి ప్రారంభించేందుకు కొంత సమయం పడుతుంది. అక్కడ చిక్కుకున్న వారు ఇతర మార్గాల ద్వారా వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం' అని డీఎస్పీ సూద్ వెల్లడించారు.



## కేసీఆర్ కు ఘనస్వాగతం పలికిన పట్నం మాణిక్యం



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మహారాష్ట్ర పర్యటనలో భాగంగా సంగారెడ్డి జిల్లా జాతీయ రహదారి మీదుగా రోడ్డు మార్గాన సోలాపూర్‌కు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన కోసం సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో రెండు ప్రత్యేక బస్సులు, భారీ కార్ల కాన్వాయ్‌తో బయలుదేరి వెళ్లగా జాతీయ రహదారిపై కవలంపేట వద్ద డిసిసిబి ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికారు. డప్పుల దరువు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి డిసిసిబి ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం ధన్యవాదాలు తెలిపారు.

## మాదక దృవ్యాల నియంత్రణ కు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి: జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి




మంచిర్యాల బ్యూరో, నిర్మల్, జూన్ 26, ప్రజాపాలన:మాదక దృవ్యాల నియంత్రణ కు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నిర్మల్. జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి అన్నారు. సోమవారం 2023వ సంవత్సరం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం యొక్క థీమ్ "ప్రజలు మొదట: కళంకం, వివక్షను ఆపండి, నివారణను బలోపేతం చేయండి" పై పలువురు అధికారులు తమ యొక్క సందేశాన్ని తెలిపారు . డిసెంబర్ 7, 1987న జరిగిన ఐక్యరాజ్యసమితి 93వ ప్లీనరీ సమావేశం తర్వాత, డిసెంబర్ 13, 1985న చేసిన 40/122 తీర్మానాన్ని గుర్తు చేస్తూ మాదకద్రవ్యాల పట్ల అవగాహన సమాజానికి తీసుకువచ్చే ప్రధాన సమస్యపై ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీని "మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం"గా గత 36 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం ని పురస్కరించుకొని మత్తు పదార్థాల వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాల గురించి, అక్రమ రవాణాను అరికట్టడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశంతో మహిళ, శిశు, దివ్యాంగుల, వయో వృద్దుల మరియు ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల శాఖ, సమీకృత కలెక్టరేట్-నిర్మల్ నందు జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా పాలనాధికారి మాదక ద్రవ్యాల వినియోగ నిరోధం పై ముద్రించిన పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాదక ద్రవ్యాల వినియోగ నిరోధం పై వ్యతిరేకం గా సంతకాల సేకరణ జిల్లా పాలనాధికారి తో పాటు జిల్లా అధికారులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్వో లోకేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. విజయ లక్ష్మి, అన్ని జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరికి గాయాలు..ఒకరి పరిస్థితి విషమం



సైదాపూర్/ ప్రజాపాలన :జూన్ 26: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సోమారం చౌరస్తా సమీప కొంత దూరంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెన్నంపల్లి గ్రామంలోని విష్ణు పౌల్ట్రీ ఫామ్ లో కొన్ని సంవత్సరాలుగా హుజురాబాద్ మండలం ఇప్పల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన తిరుపతి అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి కోళ్ల ఫామ్ లో పనిచేస్తున్నాడు. కాగా సోమవారం తన కుమారుడు సాయితో కలిసి ఇద్దరూ సైదాపూర్ కు వెళ్లారు. అక్కడ చికెన్ కొనుగోలు చేసుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా సోమారం చౌరస్తా సమీప కొంత దూరంలో ద్విచక్రవాహనికి ఎదురుగా కుక్కలు రావడంతో కుక్కలను తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపు తప్పి తండ్రి కొడుకులు కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. కాగా తిరుపతి పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు 108 ద్వారా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# జవహర్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్లను 100కు 100% ఇక్కడి వారికే ఇవ్వాలి

### పేదల గూడు, తీరని గోడు దీక్షా కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



జవహార్ నగర్ (ప్రజాపాలన ప్రతినిధి): మేడ్చల్ నియోజకవర్గంలోని జవహర్ నగర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జవహర్ నగర్ వాసులకు కాకుండా బయట వ్యక్తులకు కేటాయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని నూటికి నూరు శాతం ఇక్కడ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇక్కడి నిరుపేదలకే ఇవ్వాలని లేనిపక్షంలో మంత్రి మల్లారెడ్డిని ప్రజలు చీపురు కట్టలతో ఉరికించి కొట్టడం ఖాయమని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన లి"పేదల గూడు... తీరని గోడు" నిరసన దీక్షలి కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి జవహర్ నగర్ నా గుండెకాయ అంటూ ఇక్కడి ప్రజలకు రోడ్లు, జీవో 58 ప్రకారం పట్టాలు పంపిణీ, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు చేస్తామని జవహర్ నగర్ ను దత్తత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మాయ మాటలు చెబుతూ రెండుసార్లు ఓట్లు వేయించుకున్నాడని, ఇక ప్రజలు మంత్రి మల్లారెడ్డిని నమ్మే పరిస్థితి లేదని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే స్థానికులకే 100% డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల సమయంలో అందజేస్తామన్నారు. స్థానికులకు కాకుండా ఇతరులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్, రాష్ట్ర కిషన్ సెల్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం సమన్వయకర్త గొన్న మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా %ూ.జ% సెల్ అధ్యక్షులు వత్తి కుమార్ %చీూఖ×% మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రాహుల్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు పోచయ్య, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా %ం.ఠ% సెల్ మహిళా కన్వీనర్ గుండి సునీత, మేడ్చల్ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం ఏ, బి, బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్, కుర్రి మహేష్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, మూడు చింతలపల్లి, నాగారం, కీసర, ఘట్కేసర్, పీర్జాదిగూడ, గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కోల కృష్ణ యాదవ్, తుంగతుర్తి రవి, కర్రె రాజేష్, సాయి పేట శ్రీనివాస్, మేడ్చల్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినయ్, సీనియర్ నాయకులు సాధనంద్, కాయిత రాజు యాదవ్, జవహర్ నగర్ జనరల్ సెక్రెటరీ కొత్త కొండా వేణు, జవహర్ నగర్ బీసీ సెల్ అధ్యక్షులు ఆది సుమన్, %ం.ఠ% సెల్ అధ్యక్షులు దుయ్య శ్రీను, సీనియర్ నాయకురాలు రజిత గోపాల్, జవహర్ నగర్ మహిళా కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షురాలు లత, రేను లక్ష్మి, చింతల సరిత, జవహర్ నగర్ మహిళా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జోగి సునీత, రాజా లక్ష్మి, ప్రమీల, మాట్లా శ్రీను, మంద ఆనంద్, రాజు యాదవ్, మెట్టు, సోమేశ్ , అజయ్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ పొట్ట శ్రీశైలం, ఘట్కేసర్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఘట్కేసర్ మండల్ యూత్ అధ్యక్షులు వినోద్, నాగారం మున్సిపాలిటీ ప్రధాన కరదర్శి వంటేరు సోమి రెడ్డి, నాగారం మున్సిపాలిటీ ఉపాధ్యాక్షులు పొట్ట విగ్నేష్ కురుమ, నరేందర్, ఘట్కేసర్ మండల్ వర్కింగ్ అధ్యక్షుడు బాబు రావు గౌడ్, కట్ట ఆంజనేయులు గౌడ్, నర్సింగ్ ముదిరాజ్, కొడే కుమార్, జంగయ్య, మహేందర్ యాదవ్, ఆసర్ల బీరప్ప, గణేష్ నాయక్, రంజిత్ ముదిరాజ్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు, మరియు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ స్కై వాక్‌ను ప్రారంభించిన కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

70 కిలోమీటర్ల మేర ఉన్న మెట్రో రైలు మార్గాన్ని శంషాబాద్ వరకు మరో 31 కిలోమీటర్ల మార్గాన్ని రెండున్నర ఏళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు 12 లక్షల కుటుంబాలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి అందజేశామని తెలిపారు. కేసీఆర్ కిట్ లను 13 లక్షల మందికి అందజేయడం జరిగిందని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 2084 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించామని, కొల్లూరులో 4వేల మందికి అలాట్ చేసి ఆరుగురు గృహప్రవేశం చేయించామని తెలిపారు. త్వరలో ఉప్పల్ నియోజకవర్గం లో శాసన సభ్యుడి చేతుల మీదుగా డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు. రూ. 88 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ ను రామంతపూర్ పెద్ద చెరువు నుండి హబ్సిగూడ వరకు నిర్మించామని తెలిపారు. రూ. 270 కోట్లతో రోడ్లను నిర్మించామని తెలిపారు. నారా పల్లి నుండి ఉప్పల్ వరకు నిర్మించే ఫ్లైఓవర్ కోసం జిహెచ్ఎంసి, రాష్ట్ర ప్రభుత్వం రూ. 350 కోట్ల తో భూసేకరణ పనులు చేపట్టిందని తెలిపారు. ఉప్పల్ నుండి నాగోల్, బైరామల్ గూడ, కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ ప్రాంతాలకు వెళ్లేందుకు ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లను నిర్మించామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ఇప్పటి వరకు 35 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లు, ఆర్.ఓ.బి, ఆర్.యు.బి లు, లింక్ రోడ్లు నిర్మించామని తెలిపారు. ఉప్పల్ - అంబర్ పేట ఫ్లైఓవర్ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయని, దీని పై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ఫ్లైఓవర్ ల కింద జిహెచ్ఎంసి నాణ్యమైన రోడ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. పేదవారికి జి.వో నెం.58 కింద 9,883 మందికి మూడు దశలలో ఇళ్ల పట్టాలను అందజేశామని తెలిపారు. జీ.ఓ 59 కింద 1461 ఇళ్ల పట్టాలను అందజేశామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం లో ఉప్పల్, నాచారం, కుషాయిగూడ, చర్లపల్లి, మల్లాపూర్ లలో పారిశ్రామిక ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ ను అందజేస్తామని తెలిపారు. ఉప్పల్, రామంతపూర్ లో పేదవారి కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ను నిర్మించామని, మిగతా 10 డివిజన్లలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మల్లాపూర్, ఫతుల్లగూడ, ఫిర్జాదీగూడలో వైకుంఠదామాలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

గ్రీనరి ని 7.7 శాతం పెంచడం ద్వారా హైదరాబాద్ నగరానికి గ్రీన్ వరల్డ్ సిటీ గా గుర్తించడం జరిగిందని తెలిపారు. దుబ్బాయి నుండి రూ. 3,500 కోట్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఫ్రెంచ్ కంపెనీ ఉప్పల్, ఘట్కేసర్ లో తమ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నాయని తెలిపారు.

ఉప్పల్ శాసన సభ్యులు భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ చౌరస్తాలో రూ. 25 కోట్లతో స్కై వాక్, రూ. 10 కోట్లతో నాగోల్ శిల్పారామంలో కన్వెన్షన్ హాల్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. రామంతపూర్ పెద్ద చెరువు నుండి మూసి వరకు నాలా నిర్మాణం వల్ల 50 కాలనీలు వరద ముంపు నుండి ఉపశమనం పొందాయని తెలిపారు. రూ. 4 కోట్ల వ్యయంతో మల్లాపూర్ గ్రేవ్ యార్డ్ ను నిర్మించి, మల్లాపూర్ చౌరస్తా ను ఎలిఫెంట్ చౌరస్తా గా సుందరీకరించడం జరిగిందని తెలిపారు. రూ. 18 కోట్ల వ్యయంతో చర్లపల్లి నుండి చెంగిచెర్ల వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చిల్కానగర్, ఉప్పల్, నాచారం, చర్లపల్లి, కాప్రా డివిజన్లలో నాలా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఉప్పల్ కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి దేశం మొత్తం కేసీఆర్ గారి లాంటి నాయకుడిని కోరుకుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రావు, హెచ్ఎండిఏ ,జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, పీర్జాదిగూడ, బోడుప్పల్, జవహార్ నగర్ మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, మేకల కావ్య, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు స్వర్ణ రాజు బందు శ్రీదేవి జేరిపోతుల ప్రభుదాస్ పన్నల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జన శేఖర్, బన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎత్తిపోసేందుకు స్వర్ణ, సాత్నాల రెడీ..

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదిత సామర్థ్యం 24 వేల ఎకరాలున్నప్పటికీ ప్రస్తుతం 18వేల ఎకరాల సామర్థ్యంతో పనులు పూర్తి అయ్యాయి. వర్షాకాలం అనంతరం ప్రాజెక్టు సామర్థ్యాన్ని మరింత పెంచి మరో 4వేల ఎకరాలకు నీరుఅందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో ఎగువన ఉన్న వ్యవసాయ భూములకు ఎత్తిపోతల ద్వారా నీరు పారిస్తోంది. ఇప్పటి వరకు బోర్లు, వర్షాలపై ఆధారపడిన రైతులు ఈ ప్రాజెక్టు అందుబాటులోకి రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**స్వర్ణ ప్రాజెక్టు స్థిరీకరణ**

కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజీలో భాగంగా నిర్మిస్తున్న స్వర్ణ ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యాయి. ప్రస్తుత మున్న ఆయకట్టుతో పాటుగా మరో 5వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు పునరుద్ధరణ జరిగింది. ఈ ప్రాజెక్టు నీటిని ఎగువప్రాంతాల్లోనికి ఎత్తిపోసి పారిశ్రామిక పంటలను ప్రోత్సహించాలనే ఆలోచనతో త్వరితగతిన పనులు పూర్తి చేశారు. వర్షా×భావ పరిస్థితులు ఏర్పడితే కాళేశ్వరం నుంచి స్వర్ణ ప్రాజెక్టుకు నీటిని ఎత్తిపోసేందుకుఅవసరమైన మోటర్లను బింగించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో 8వేల 945 ఎకరాలకు సాగునీరు అందటంతోపాటుగా సుమారు 2వేల ఎకరాల ఆయకట్టుస్థిరీకరణ జరగనుందని అధికారులు అంచెనా వేస్తున్నారు. అయితే నిర్మల్ జిల్లా లోని స్వర్ణ నదిపై 1967లో ప్రాజెక్టు రూపకల్పనచేసినప్పటికీ మరమ్మత్తులకు నోచుకోలేక సామర్థ్యం తగ్గిపోయింది.

## ఘనంగా ఛత్రపతి సాహు మహారాజ్ 149వ జయంతి




ఆసిఫాబాద్ జిల్లా జూన్ 26(ప్రజాపాలన, ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని చత్రపతి శివాజీ మహారాజ్ భవన్ లో చత్రపతి శివాజీ వారసుడు చత్రపతి సాహు మహారాజ్ 149వ జయంతిని, సోమవారం ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బొట్టుపెల్లి జైరాం ఆధ్వర్యంలో నాయకులు సాహూ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో తొలిసారిగా అన్ని వర్గాల ప్రజలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు, ప్రతి ఫలాలను అందించిన గొప్ప వ్యూహకర్త, రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి శివాజీ మహారాజ్ వారసుడు శ్రీ శ్రీ చత్రపతి సాహు మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం ఉపాధ్యాయుడు కోలే బికాజి, నియోజక వర్గ అధ్యక్ష కార్యదర్శి బోర్కులే తిరుపతి, అన్నారావు, మారుతి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎల్లవేళలా కృషి చేస్తా

**గుండాల ప్రాథమిక పాఠశాలలో పలకలు, పుస్తకాల పంపిణీ. గంగిడి మధుసూదన్ రెడ్డి**




చేవెళ్ల,జూన్ 26, (ప్రజాపాలన): చేవెళ్ల మండలం గుండాల గ్రామంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలలో అదే గ్రామానికి చెందిన గంగిడి మధుసూదన్ రెడ్డి వారి మిత్రుల సహకారంతో పలకలు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా గంగిడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... పిల్లలకు నాణ్యమైన విద్యను బోధించాలని వారిని ఉత్తీర్ణతులుగా తీర్చిదిద్దడానికి పాటుపడాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎల్లవేళల తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు ఇతర సామాగ్రి అందించడం తమకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని తెలియజేశారు. పేద విద్యార్థుల విద్య కొరకై దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థులకు సేవా కార్యక్రమాలు చేస్తున్న గంగిడి మధుసూదన్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మేలుకో.. డ్రగ్స్ మానుకో..: తల్లాడ ఎస్సై పి. సురేష్




తల్లాడ, జూన్ 26 (ప్రజాపాలన న్యూస్): మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని తల్లాడ ఎస్సై పి. సురేష్ సూచించారు. ఇంటర్నేషనల్ డ్రగ్ డే సందర్భంగా తల్లాడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక బాలభారతి కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. యువత మేలుకో.. డ్రగ్స్ మానుకో, కావొద్దు యువత.. మత్తుకు బానిసా అంటూ నినాదాలు చేస్తూ తల్లాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ యువకులు గుట్కా, పాన్ పరాక్, గంజాయి, చెడు ఆడవాళ్లకు దూరంగా ఉండాలన్నారు. యువకులు మంచిగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థితిలో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించిన మందా కృష్ణ మాదిగ, ఎమ్మెల్యే సండ్ర...



తల్లాడ, జూన్ 26 (ప్రజాపాలన న్యూస్): ఖమ్మంజిల్లా తల్లాడ మండలం తెలగారం గ్రామంలో మహనీయుల విగ్రహాలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణ మాదిగ, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు. సోమవారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ దేశానికి అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశానికి స్వాతంత్రం రావడానికి, రాజ్యాంగాన్ని రచించడానికి, రిజర్వేషన్లు సాధనకు వారు చేసిన కృషి మరవలేనిది అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత విద్య, వైద్య, అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఎంపీడీవో రవీంద్రారెడ్డి, వైరా ఎంపీడీవో శ్రీదేవి, గ్రామ సర్పంచ్ తేల్లూరి కృష్ణయ్య, వీడీసీ చైర్మన్ మువ్వా మురళీధర్ రావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కేతినేని చలపతిరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ నియోజకవర్గ ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను నియోజకవర్గ వాసులకే కేటాయించాలి

### జవహర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పరిశీలన లో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



జవహర్ నగర్ (ప్రజాపాలన ప్రతినిధి): మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో, నియోజకవర్గ ప్రజల సొత్తు అయిన స్థానిక భూముల్లో నిర్మితమవుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నియోజకవర్గ వాసులకు, ఎక్కడికక్కడ స్థానికులకు కేటాయించకుండా వేరే ప్రాంతాల వారికి కేటాయిస్తుండడాన్ని నిరసిస్తూ టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం జవహర్ నగర్ లో నిర్మాణం లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పరిశీలించి ప్రభుత్వానికి నిరసన తెలిపడం జరిగింది.పరిశీలన అనంతరం హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నియోజకవర్గ వాసులకే కేటాయించాలి హైదరాబాద్ నగరంలో విలువైన భూములను ప్రభుత్వం వారి అనుచరులకు అప్పనంగా తక్కువ ధరకు అమ్ముకుంటుంది మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మించి హైదరాబాద్ నగర వాసులకు కేటాయించడాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుంది, నియోజకవర్గంలో అర్హులైన పేదలు ఎంతోమంది ఉన్నారు.

మా భూముల్లో నిర్మితమవుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను మాకే కేటాయించాలి. ఇంత జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి కేవలం 10 శాతం ఇళ్ళను మాత్రమే నియోజకవర్గ ప్రజలకు కేటాయిస్తామని మంత్రి మల్లారెడ్డి సిగ్గు లేకుండా చెప్పడం నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేయడమే, ఎంతోమంది స్థానిక పేదలు ఇళ్ళ కోసం దరఖాస్తు చేసి ఉన్నారు, నిర్మాణం పూర్తి అయిన ఇళ్ళను వెంటనే స్థానికులకు కేటాయించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేమే గృహ ప్రవేశాలు చేసి స్థానికులకు అప్పజెప్పుతాం అని,మంత్రి మల్లారెడ్డి ఇప్పటికైనా కళ్ళు తెరిచి నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరగకుండా వెంటనే స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించాలని. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడికక్కడ స్థానికులకు ఇళ్ళ పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు మంజూరు చేస్తాం మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు ఇంత అన్యాయం చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని,బి ఆర్ యస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపితేనే మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఘణపురం గ్రామ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి, జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరిశెట్టి కిరణ్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బద్దినేని అనంతలక్ష్మి, ఎస్సీ సెల్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ గండి సునీత, ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి ,మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్వేల్ శంకర్, నర్సింగ్, మహిళా నాయకురాళ్ళు చింత విజయ, రేసు లక్ష్మి, జోగి సునీత, సరిత, జయమ్మ, సరిత ,కుమార్, కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ యువశక్తిని మేల్కొల్పే దిశగా కాంగ్రెస్ పార్టీ





ప్రజా పాలన ప్రతినిధి షాబాద్ :సంచలనాత్మక "హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ "స్ఫూర్తితో తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి "రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్" లో 16 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలలోపు యువత పాల్గొనవలసిందిగా, రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవడానికి 7661899899 కు మిస్డ్ కాల్ ఇవ్వాలి, రిఫరెన్స్ నెంబర్ %రూ.వీ.=%. నమోదు చేసుకోవాలి. ఈ యొక్క కాంపిటేషన్ నమోదు చేసుకోవడానికి చివరి తేదీ జూలై 01, జూలై 02వ తేదీన ఈ కాంపిటీషన్ జరుగుతుంది. ఈ కాంపిటీషన్లో 60 నిమిషాలు 60 ప్రశ్నలు ఉండడం జరుగుతుంది. నియోజకవర్గము నుండి యువతకి ప్రథమ విజేతకు ఎలక్ట్రిక్ స్కూటీ మరియు మిగతా విజేతలకు లాప్టాప్, స్మార్ట్ ఫోన్ ,స్మార్ట్ వాచ్, ట్యాబ్ మరెన్నో ఇతర బహుమానాలు ఉండడం జరుగుతుంది. కావున ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేడు హైతాబాద్ గ్రామం, షాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో యువతకు ఆన్లైన్ నమోదు చేయించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, హైతాబాద్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,హైతాబాద్ మాజీ సర్పంచ్ ఆర్ శేఖర్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎస్. గోపాల్ రెడ్డి, హైతాబాద్ ఉప సర్పంచ్ టి .చంద్రారెడ్డి, నాయకులు మంగలి శేఖర్ ,కావలి శ్రీరాములు, కావలి రవి, పులిగారి చంద్రయ్య, ఏపీ రెడ్డి. గౌండ్ల సత్తయ్య, ఆకుల శ్రీకాంత్, కావలి శ్రీకాంత్, పవన్ ,చంద్రం, నరసింహులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్స్, స్లైడ్స్ బుక్స్ పంపిణీ



బోనకల్, జూన్ 26 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలో రావినూతల గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడి నందు పిల్లలుకు కొత్తపల్లి దానియేలు సువార్తల కుమారులు కొత్తపల్లి సురేష్,కొత్తపల్లి రాజేష్,విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు,నోట్ బుక్స్ పెన్నులను సుమారు ఒక వంద మందికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని,జన్మభూమి కి,తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ గోడపత్రిక విడుదల

**దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి**
**కురుమ సంఘం మండల అధ్యక్షుడు కసిరే వెంకటేశం**




చేవెళ్ల జూన్ 26,(ప్రజాపాలన):చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ బహిరంగ సభ గోడపత్రికను మండల కురుమ సంఘం అధ్యక్షులు కసిరే వెంకటేశం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ సాయుధ పోరాటాల అమరులైన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ ను విజయవంతం చేయాలని కోరారు.చేవెళ్ల గడ్డపైన జులై 3న జండా ఎగరవేసి కురుమల ఐక్యతను దేశానికి చాటి చెబుతాం అని, జై కురుమ జై జై కురుమ అంటూ నినాదం చెబుతూ ముందుకు అడుగు వేద్దాం అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ప్రతి మండలంలో దొడ్డి కొమరయ్య విగ్రహంను నెలకొల్పి దొడ్డి కొమరయ్య అడుగుజాడల్లో నడుస్తూ దొడ్డి కొమురయ్యను మరించుకోవాలని అన్నారు. తెలంగాణ లోని జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం కడివెండి గ్రామం గొర్రెల కాపరికి జన్మని జన్మించి తాను దొడ్డి కొమురయ్యగా నిలిచడని, 1946-48 మధ్యకాలంలో హైదరాబాద్ నిజాం నవాబ్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో ఇక్కడి ప్రజలు నిరంకుశ బానిసత్వంలో కూరుకు పోయరని . అతని నుండి విముక్తి పొందడానికి ప్రజలు విరోచిత పోరాటం చేశారు. దీనినే తెలంగాణ సాయుధ రైతంగ పోరాటముగా పిలుస్తారు ఈ రైతాంగ పోరాటంలో వీర మరణం పొంది తోలి మరణంగా మన దొడ్డి కొమురయ్య గారు తొలి అమరుడు గా ప్రాణాలర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోని జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు నరసింహులు కురుమ చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు దండు సత్తి కురుమ బూర్ల సాయినాథ్ కురుమ ఎర్ర మల్లేష్ కురుమ ప్రధాన కార్యదర్శి తిరుమల కుమార్ కురుమ గూడెపు ప్రవీణ్ కుమార్ కురుమ మహేందర్ కురుమ రాములు కురుమ పరిగి నర్సింలు కురుమ మీడియా ఇంచార్జ్ గొంగుపల్లి రాఘవేందర్ కురుమ, ఎర్ర నరసింహులు కురుమ, ఎదిరే రాములు కురుమ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దల ప్రభాకర్ కురుమ, ఎంపిటిసి రాములు కురుమ, మాజీ కురుమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ కురుమ, రవి కురుమ, మల్లెపువ్వు కురుమ, తదితరులు చేవెళ్ల కురుమ సంఘం సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 27, జూన్ 2023

# ఐటీ.. ఐ యామ్ తెలంగాణ

ఐటీ రంగం అంటే.. ఒకప్పుడు పెద్ద పెద్ద పట్నాలు.. మెట్రో నగరాలకే సొంతం అన్న తీరుగా ఉండేది. ఐటీ ఉన్న ప్రాంతంలోనే అభివృద్ధి అనే ఆలోచన ఉండేది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనే పేరెత్తగానే.. బెంగళూరు, హైదరాబాద్, ముంబై, కోచ్చి, చెన్నై, పూణె లాంటి నగరాల పేర్లు మాత్రమే కండ్ల ముందు కదలాడేవి. కానీ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమైన తర్వాత ఐటీ తీగలు మారుమూల పట్టణాలకు కూడా దారులు వెతుక్కున్నాయి.ఐటీ కంపెనీలు రావాలంటే రోడ్లు, కరెంటు ఉండాలె. ఆయా కంపెనీల్లో పనిచేసేందుకు అర్హతలున్న, నైపుణ్యం ఉన్న యువత కావాలె. అన్నింటికీ మించి ప్రభుత్వ సహకారం కావాలె. దూరదృష్టి, దార్శనికత ఉన్న నాయకుడో, పాలకుడో ఆ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి. ఉమ్మడి రాష్ట్రంలో గతుకుల రోడ్డుకు అతుకులు కూడా వేయని ఆనాటి ప్రభుత్వాల హయాంలో ఐటీ రంగం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ దాటి ఒక్కడుగు కూడా ముందుకు వేయలేదు. కానీ.. ఒక దేశానికి కావాల్సినన్ని వనరులు, అభివృద్ధికి అవసరమయ్యే వసతులు ఉన్న ప్రాంతాన్ని ఉద్దేశ్యపూరిత నిర్లక్ష్యానికి గురి చేసి ఐటీ రంగంలోని నత్తనడకను మెరిట్‌లా చూపించాయి నాటి ఉమ్మడి పాలక మేధస్సులు.కానీ.. తెలంగాణ తెలివి గల్లది. తెగువ గల్లది. అందుకే.. బిగించిన పిడికిలిని స్వరాష్ట్రం సాధించుకునే దాకా సడలించలేదు. ఫలితం.. పార్లమెంట్‌లో 'ద బిల్ ఈజ్ పాస్డ్' అనే జీవో తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించుకునేలా కొట్లాడింది. ఇయ్యాల.. స్వరాష్ట్రమై దశాబ్ది ఉత్సవాలు అంబరాన్నంటుతున్న తరుణంలో రాష్ట్రం నలుమూలల ఐటీ వెలుగులు జిగేలులద్దుతున్నాయి. రోబోక్సా అనే సింగపూర్‌కి చెందిన ఐటీ సంస్థ సూర్యాపేట జిల్లాలోని కోదాడలో తన యూనిట్‌ని ఏర్పాటు చేసుకున్నది. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో సనాతన అనలిటిక్స్ అనే ఐటీ కంపెనీ విజయవంతంగా నడుస్తున్నది. ఇదొక ఈ కామర్స్ యాప్. దీనికి ఇప్పటికే 10 వేల మంది కస్టమర్లు ఉన్నారు. ఈ కంపెనీలో 86మంది ఐటీ నిపుణులు పనిచేస్తున్నారు. అంతేకాదు.. ఢిల్లీకి చెందిన ఓ కంపెనీకి ఈ సనాతన అనలిటిక్స్ కంపెనీ మంచిర్యాల నుంచి బిజినెస్ స్ట్రాటజీ సొల్యూషన్స్ అందిస్తున్నది. పరకాలలో నాలుగేండ్ల కిందట ప్రారంభమైన డిజియోధ అనే కంపెనీ 200 మంది ఉద్యోగులతో 500 సంస్థలకు సేవలందిస్తూ సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్నది. వీటికి తోడు.. సిద్దిపేట, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించిన ఐటీ టవర్లు మరింత ఉత్సాహాన్నిస్తున్నాయి.మెట్రో నగరాల్లోనే నిపుణులుంటారు. ఎంత తెలివి ఉన్నోడైనా, ఎన్ని నైపుణ్యాలున్నోడైనా పట్నమొచ్చి పనిచేయాలే అనే కుంచిత ఆలోచనలకు తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర ఐటీశాఖ స్వస్తి పలికింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాకేంద్రాలు , మారుమూల పట్టణాలకు కూడా సకల సౌకర్యాలు కల్పించింది. పరిశ్రమల స్థాపనకు జాగ దేవులాడుకోవాల్సిన పనిలేకుండా రాష్ట్రాన్నే సిద్ధం చేసింది. దాని ఫలితమే.. నగరం చుట్టూ విస్తరించిన ఐటీ కంపెనీలు నేడు వరంగల్, కరీంనగర్ వంటి ద్వితీయశ్రేణి పట్టణాలకు వరుస కడుతున్నాయి. ఐటీ కంపెనీల స్థాపనకు కావాల్సిన వసతులు కల్పించిన తెలంగాణ.. నైపుణ్యం కలిగిన యువతకు ఉపాధి రహదారులు పరిచింది. ఒకప్పుడు హైదరాబాద్ అంటే గూగుల్, మైక్రోసాఫ్ట్ కంపెనీలు తమ బ్రాంచీలను ఏర్పాటు చేసుకునేందుకు అడ్డా అనుకునేవి. నేడు.. మెయిన్ బ్రాంచ్‌గా, స్టార్టప్ క్యాపిటల్‌గా భావిస్తున్నాయి. తొమ్మిదేండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషికి నిదర్శనం నేడు హైదరాబాద్‌కే కాదు.. జిల్లాకేంద్రాలకు సైతం తరలివస్తున్న ఐటీ కంపెనీలే సాక్ష్యం. తెలంగాణ యువతను ప్రపంచ స్టార్టప్‌కు బ్యాకప్‌గా నిలిపిన ఘనత కూడా కేసీఆర్ సర్కార్‌దే. ప్రపంచంలోని 14 దేశాల నుంచి దాదాపు 1000 స్టార్టప్ ఐడియాలు వస్తే.. అందులోని 68 ఐడియాలు సెలెక్ట్ అయ్యాయి. ఈ జాబితాలో తెలంగాణ నుంచి 13 కంపెనీలు ఉండటం రాష్ట్రానికే గర్వకారణం. 1998లో అప్పటి ప్రధాని హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హైటెక్ సిటీని ప్రారంభించారు. అప్పటినుంచి తెలంగాణ ఏర్పాటు వరకు సాధించిన అభివృద్ధి ఎంత? విస్తరించిన కంపెనీలు ఎన్ని? స్వరాష్ట్రమైన తెలంగాణలో ఈ తొమ్మిదేండ్లలో ఐటీ రంగంలో సాధించిన అభివృద్ధి ఎంత? వచ్చిన కంపెనీలెన్ని? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు ఐటీ రంగం నిపుణులే అవసరం లేదు. ఫేస్‌బుక్, అమెజాన్, యాపిల్, గూగుల్, ఓలా, వన్‌ప్లస్, ఒప్పో, మైక్రాన్ వంటి కంపెనీలు దాదాపు 23 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి. దేశంలోని పలు రాష్ట్రాలతో సహా స్థానిక యువతతో కలిపి 23 లక్షలమంది ఉపాధి పొందుతున్నారు. ఐటీ రంగం అభివృద్ధికి మంత్రి కేటీఆర్ చేసిన విదేశీ పర్యటనల ద్వారా అంతర్జాతీయ కంపెనీలు భారీ స్థాయిలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. పారిశ్రామిక వాడలుగా పేరొందిన 11 పారిశ్రామిక వాడలను ఐటీ పార్కులుగా మార్చేందుకు కంకణం కట్టుకొని ఆ దిశగా అడుగులు వేస్తున్నది తెలంగాణ ఐటీ శాఖ. టైర్ 2, టైర్ 4 పట్టణాలకు ఐటీ రంగాన్ని విస్తరిస్తూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఐటీ నిపుణులకు ఉపాధి దొరుకుతున్నది. దీనికి తోడు యువ పారిశ్రామికవేత్తలు సైతం అన్నీ వసతులతో అభివృద్ధి పరుగులు తీస్తున్న రూరల్ తెలంగాణలో ఐటీ విప్లవాన్ని సృష్టించేందుకు ఉత్సాహం చూపుతున్నారు. దీనికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలవడంతో ఐటీ అంటే.. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనే పదం.. ఇప్పుడు ఇన్ఫర్మేషన్ తెలంగాణ.. ఐయామ్ తెలంగాణ అని గర్వంగా చాటుతున్నది.

# పర్యావరణానికి ప్రమాదకరంగా ప్లాస్టిక్ సీసాల రసాయన పాదముద్ర

ప్లాస్టిక్ సీసాలు, వాటి సౌలభ్యం విస్తృత వినియోగం ఉన్నప్పటికీ, అది విడుదల చేసే రసాయనాల కారణంగా గణనీయమైన పర్యావరణ ఆరోగ్య ప్రభావాన్ని కలిగి ఉంటాయి. అనేక ప్లాస్టిక్ సీసాలు, ముఖ్యంగా పాలికార్బోనేట్‌తో తయారు చేయబడినవి లేదా రీసైక్లింగ్ కోడ్ 7తో లేబుల్ చేయబడినవి, బిపిఎను కలిగి ఉంటాయి. బిపిఎ అనేది ఒక ఎండోక్రైన్ డిస్‌రప్టర్, అంటే ఇది మానవులు జంతువులలో హార్మోన్ వ్యవస్థలకు అంతరాయం కలిగిస్తుంది. బిపిఎ కి గురికావడం వల్ల పునరుత్పత్తి లోపాలు, పిల్లల్లో అభివృద్ధి సమస్యలు క్యాన్సర్‌లు వచ్చే ప్రమాదం వంటి వివిధ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంది. ప్లాస్టిక్ సీసాలు కూడా ప్లాస్టిక్‌లను మృదువుగా చేయడానికి వాటి వశ్యతను పెంచడానికి ఉపయోగించే థాలేట్‌లను కలిగి ఉండవచ్చు. బిపిఎ వలె, థాలేట్‌లు ఎండోక్రైన్ డిస్‌రప్టర్‌లు హార్మోన్ల అసమతుల్యత, పునరుత్పత్తి సమస్యలు మరియు పిల్లలలో అభివృద్ధి సమస్యలతో సంబంధం కలిగి ఉంటాయి. సాధారణంగా నీరు మరియు సోడా కోసం ఉపయోగించే పాలిథిలిన్ టెరిప్తలేట్ ప్లాస్టిక్ సీసాలు, విషపూరితమైన మెటాలాయిడ్ అయిన యాంటీమోనీని కంటెంట్‌లోకి విడుదల చేస్తాయి. యాంటీమోనీకి దీర్ఘకాలం బహిర్గతం చేయడం వల్ల శ్వాసకోశ సమస్యలు, జీర్ణశయాంతర సమస్యలు చర్మం చికాకు ఏర్పడవచ్చు. ప్లాస్టిక్ సీసాల ఉత్పత్తి, ఉపయోగం పారవేయడం పర్యావరణ కాలుష్యం పర్యావరణ వ్యవస్థలకు హాని కలిగిస్తాయి. ప్లాస్టిక్ సీసాల నుండి విడుదలయ్యే రసాయనాలు నేల నీటి వనరులను కలుషితం చేస్తాయి, జలచరాలపై ప్రభావం చూపుతాయి ఆహార గొలుసులోకి ప్రవేశిస్తాయి. ఇంకా, ప్లాస్టిక్ బాటిల్స్ ప్లాస్టిక్ వ్యర్థాలకు ముఖ్యమైన మూలం, వాటిని సరికాని పారవేయడం సముద్ర కాలుష్యానికి దారితీస్తుంది, సముద్ర జంతువులకు హాని కలిగిస్తుంది ప్రపంచ ప్లాస్టిక్ సంక్షోభానికి దోహదపడుతుంది. బిపిఎ -రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులను ఎంచుకోవడం సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌లను నివారించడం హానికరమైన రసాయనాలకు గురికావడాన్ని తగ్గించడంలో మరింత స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. రసాయనాలు, భారీ లోహాలు ఫార్మాస్యూటికల్స్ వంటి ప్రమాదకర వ్యర్థాలను సరిగ్గా పారవేయకపోవడం నేల నీటి వనరులను కలుషితం చేస్తుంది. ఈ కలుషితాలు భూమిలోకి చేరి భూగర్భ జలాలు, నదులు, సరస్సులు మహాసముద్రాల కాలుష్యానికి దారితీస్తాయి. కలుషితమైన నీరు నేల పర్యావరణ వ్యవస్థలపై హానికరమైన ప్రభావాలను కలిగిస్తాయి, ఇది త్రాగడానికి, వ్యవసాయానికి వన్యప్రాణులకు సురక్షితం కాదు. వ్యర్థాలను కాల్చడం లేదా కాల్చడం వల్ల డయాక్సిన్లు, ఫ్యూరాన్లు అస్థిర కర్బన సమ్మేళనాలు సహా హానికరమైన కాలుష్య కారకాలను గాలిలోకి విడుదల చేస్తాయి. ఈ కాలుష్య కారకాలు వాయు కాలుష్యానికి దోహదం చేస్తాయి సమీపంలోని కమ్యూనిటీలపై తీవ్రమైన శ్వాసకోశ హృదయ ఆరోగ్య ప్రభావాలను కలిగి ఉంటాయి. ప్లాస్టిక్‌లను కాల్చడం, ముఖ్యంగా విషపూరితమైన పొగలను విడుదల చేస్తుంది గ్రీన్‌హౌస్ వాయువుల



ఉద్గారానికి దోహదం చేస్తుంది, వాతావరణ మార్పులను మరింత తీవ్రతరం చేస్తుంది. ల్యాండ్‌ఫిల్‌లు సరిగ్గా నిర్వహించబడనప్పుడు, సేంద్రీయ వ్యర్థాలు కుళ్ళిపోవడంతో మీథేన్ కార్బన్ డయాక్సైడ్ వంటి వాయువులను ఉత్పత్తి చేస్తాయి. మీథేన్ వాతావరణ మార్పులకు దోహదపడే శక్తివంతమైన గ్రీన్‌హౌస్ వాయువు. ల్యాండ్‌ఫిల్‌లు లీచేట్‌ను కూడా ఉత్పత్తి చేస్తాయి, ఇది వ్యర్థాల ద్వారా నీటి ఫిల్టర్‌లుగా ఏర్పడే విషపూరిత ద్రవం, వివిధ కలుషితాలను తీయడం. లీచెట్‌ను సరిగా కలిగి మరియు శుద్ధి చేయకపోతే భూగర్భజలాలు సమీపంలోని నీటి వనరులను కలుషితం చేస్తుంది. ప్రమాదకర వ్యర్థాలను సరిగ్గా నిర్వహించకపోవడం మరియు పారవేయడం వ్యర్థ కార్మికులు, సమీపంలోని సంఘాలు మరియు వన్యప్రాణులకు ప్రత్యక్షంగా బహిర్గతమయ్యేలా చేస్తుంది. విషపూరిత పదార్థాలకు గురికావడం వల్ల శ్వాసకోశ సమస్యలు, అవయవ నష్టం, పునరుత్పత్తి లోపాలు క్యాన్సర్ వంటి అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. వేస్ట్ వర్కర్లకు సరైన రక్షణ పరికరాలు శిక్షణ లేనట్లయితే వారు ప్రమాదాల బారిన పడతారు. సరికాని వ్యర్థాల తొలగింపు పర్యావరణ వ్యవస్థలకు హాని కలిగించవచ్చు సహజ ఆవాసాలకు అంతరాయం కలిగిస్తుంది.

వన్యప్రాణులు వ్యర్థ పదార్థాలను ఆహారంగా పొరబడవచ్చు, ఇది తీసుకోవడం చిక్కుకుపోయేలా చేస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, ప్రత్యేకించి, సముద్ర జీవులకు గణనీయమైన ముప్పును కలిగిస్తాయి, జంతువులు చిక్కుకోవడం లేదా ప్లాస్టిక్ వ్యర్థాలను వినియోగించడం, గాయంపడడం మరణానికి కారణమవుతాయి. నిర్దిష్ట నిబంధనలు మార్గదర్శకాల ప్రకారం ప్రమాదకర వ్యర్థాలను నిర్వహించాలి అలాగే పారవేయాలి. అదనంగా, వేస్ట్-టు-ఎనర్జీ టెక్నాలజీలు మరియు మెరుగైన రీసైక్లింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి స్థిరమైన వ్యర్థ నిర్వహణ వ్యవస్థలకు మద్దతు ఇవ్వడం వాదించడం, వ్యర్థాల పారవేయడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను తగ్గించడంలో సహాయపడుతుంది. త్రాగునీటిలో 1,4 డయాక్సేన్ 1,4-డయాక్సేన్ అనేది సింథటిక్ పారిశ్రామిక రసాయనం, ఇది ప్లాస్టిక్‌లు, రంగులు, సంసంజనాలు మరియు ఔషధాల తయారీతో సహా వివిధ పరిశ్రమలలో ద్రావకం మరియు స్టెబిలైజర్‌గా ప్రధానంగా ఉపయోగించబడుతుంది. ఇది నీటిలో సులభంగా కరిగిపోయే స్పష్టమైన ద్రవం. త్రాగునీటిలో 1,4-డయాక్సేన్ ఉనికిని దాని సంభావ్య ఆరోగ్య ప్రభావాల కారణంగా ఆందోళన కలిగిస్తుంది. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ ద్వారా 1,4-డయాక్సేన్ మానవ క్యాన్సర్ కారకంగా వర్గీకరించబడింది యునైటెడ్ స్టేట్స్ ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ ఏజెన్సీ చేత మానవ క్యాన్సర్ కారకంగా వర్గీకరించబడింది. త్రాగునీటిలో 1,4-డయాక్సేన్ యొక్క ఎలివేటెడ్ స్థాయిలకు ఎక్కువ కాలం బహిర్గతం చేయడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది, ముఖ్యంగా కాలేయం మరియు మూత్రపిండాల క్యాన్సర్. అదనంగా, ఇది కాలేయం మరియు మూత్రపిండాలు దెబ్బతినడం, శ్వాసకోశ సమస్యలు మరియు కంటి మరియు చర్మం చికాకు వంటి ఇతర ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. 1,4-డయాక్సేన్

పారిశ్రామిక విడుదలలు, అక్రమ వ్యర్థాలను పారవేయడం మరియు తయారీ ప్రక్రియల ద్వారా తాగునీటి వనరులలోకి ప్రవేశించవచ్చు. ఇది ఎథోక్సిలేటెడ్ సమ్మేళనాలు వంటి ఇతర రసాయనాల యొక్క ఉప ఉత్పత్తి, ఇది పర్యావరణంలోకి 1,4-డయాక్సేన్‌ను క్షీణింపజేస్తుంది మరియు విడుదల చేస్తుంది. 1,4-డయాక్సేన్‌ను తొలగించడంలో ప్రభావవంతంగా లేవు. ఆక్టివేటెడ్ కార్బన్ ఫిల్ట్రేషన్, ఆక్సీకరణ మెమ్బ్రేన్ ఫిల్ట్రేషన్ వంటి అధునాతన చికిత్సా సాంకేతికతలు త్రాగునీటి నుండి 1,4-డయాక్సేన్‌ను తగ్గించడానికి లేదా తొలగించడానికి ఉపయోగించవచ్చు. ఆంటిమోనీ అనేది ఒక రసాయన మూలకం, ఇది భూమి యొక్క క్రస్ట్‌తో సహా పర్యావరణంలో ట్రేస్ మొత్తాలలో కనుగొనబడుతుంది. ఇది పాలిథిలిన్ టెరెఫ్తాలేట్ ఉత్పత్తిలో ఉపయోగించబడుతుంది, ఇది సాధారణంగా నీరు మరియు సోడా సీసాలతో సహా ఆహారం మరియు పానీయాల ప్యాకేజింగ్‌లో ఉపయోగించే ఒక రకమైన ప్లాస్టిక్. ఆహార సంపర్కానికి సురక్షితమైనదిగా పరిగణించబడుతున్నప్పటికీ, పెట్ సీసాల నుండి ఆహారం మరియు పానీయాలలోకి యాంటిమోనీని తరలించే అవకాశం ఉంది. కాలక్రమేణా, చిన్న మొత్తంలో యాంటీమోనీ పెట్ సీసాల నుండి అవి కలిగి ఉన్న కంటెంట్‌లలోకి మారవచ్చు, ప్రత్యేకించి అధిక ఉష్ణోగ్రతలు లేదా ఆమ్ల పానీయాలు వంటి కొన్ని పరిస్థితులలో. వలస రేటు ఉష్ణోగ్రత, సంపర్క సమయం, ఆమ్లత్వం మరియు పానీయంలోని కొన్ని పదార్థాల ఉనికి వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. వివిధ దేశాలు పెట్ సీసాల నుండి ఆహారం మరియు పానీయాలలోకి యాంటిమోనీని తరలించడానికి నియంత్రణ పరిమితులను ఏర్పాటు చేశాయి. గాజు సీసాలు లేదా స్టెయిన్‌లెస్ స్టీల్ కంటైనర్‌లు తరచుగా సురక్షితమైన ఎంపికలుగా పరిగణించబడతాయి, ఎందుకంటే వాటిలో యాంటీమోనీ లేదా ఇతర సంభావ్య వలస రసాయనాలు ఉండవు. పెట్ సీసాల నుండి యాంటిమోనీ యొక్క వలసలు తెలిసిన ఆందోళన అయితే, పెట్ సీసాలలో నిల్వ చేయబడిన ఆహారం లేదా పానీయాలను తీసుకోవడం వల్ల మానవ ఆరోగ్యానికి మొత్తం ప్రమాదం తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, ప్యాకేజింగ్ పదార్థాల ఉపయోగం పారవేయడం గురించి నియంత్రణ అధికారులు లేదా తయారీదారులు అందించిన ఏదైనా నిర్దిష్ట సూచనలు లేదా సిఫార్సులను అనుసరించడం మంచిది.

**డా. ఎం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

# నేనిక్కడ, ఇట్లున్న...

నిప్పు కణికల పాన్పు ఇది
పడగలెత్తిన విషసర్పములటువైపు
ముడుచుకుని వేచివున్న మృగములిటువైపు
ఒక కాలు దివిన ఒక కాలు భువిన
కాలసలు కదలదు కాలమసలు గడవదు
కన్ను చూడదు కంఠమాడదు
కనుదోయి సైగలకు కనుబొమ్మలే బదులు
నోరు మండే ఎడారిధూపమాయే
నిలువెల్లా నిర్వాణరూపమాయె
సంద్రాన అలలు లేవు
బంగారు కలలు లేవు
ఏమానందం ఉందని ఈ భూతలాన
ఎవరొచ్చిరి ఏమిచ్చిరి
ఏ మాటలు ఎక్కడెక్కడ గుచ్చిరి
ఈ గాయమెవ్వడు చేసెను
ఈ గానమెవ్వడు పాడెను
ఎందుకింత నిర్దయ
దేహం రక్తపాశముతో బంధించినప్పుడు
కొత్త కుండ భళ్ళున పగిలినప్పుడు
చెరువుకట్ట కాడ కట్టె కాలినప్పుడు
దాపురించేటి సమస్త శూన్యమయం
నల్ల కలువలు నలుదిక్కుల విచ్చు విధాన
పగటి చీకట్లు గొప్పగా కప్పెడు విధాన
చిరునవ్వు పొరలపై జారు కన్నీరు
ఆరునెల్లు మంచానే తెలవారునని



దిక్కుదిక్కునెల్ల దివ్యనేత్రోత్సవం
గుత్తులు గుత్తులుగా రాలేటి
గొంతుకోసే పువ్వులు
ధగధగ మెరిసేటి నిగూఢ నవ్వులు
మనవాడెవ్వడు కానివాడెవ్వడు
గగన వనమున కలుగు స్థలమున
శోకమెరుగని తలమున
అమ్మా నువ్వెట్లున్నావే?
అంతా క్షేమమేనా?

**వేణు ఊడుగుల**

# ఐదవ తరగతి 'ఎ' విభాగం

వాన కురవని రోజుల్లో కూడా
పసుపు రంగు గొడుగుతో వచ్చే
తిలకవతి టీచర్,క్లాసులో మొదటి రోజు
మమ్మల్ని అడిగింది.
"చదువయ్యాక మీరంతా ఏమవ్వాలని
అనుకుంటున్నారు?"
మొదటి బెంచీని ఎవరితోనూ పంచుకోని
కవిత, వనిత ఇద్దరూ
"డాక్టర్!" అన్నారు ఒకే గొంతుకతో.
ఈ రోజు పెళ్ళై పిల్లల్ని కని,
రేషన్ దుకాణం క్యూలో
నిలబడివున్న కవితను,
సిగలో దువ్వెనతో పిల్లల్ని స్కూలుకు
సాగనంపుతున్న వనితను
అప్పుడప్పుడూ చూస్తూనే ఉన్నాను.
ఇంజినీరు అవుతానని అన్న
ఎల్. సురేష్ కుమార్
మధ్యలోనే డుమ్మా కొట్టి
మగ్గం నెయ్యడానికి వెళ్లిపోయాడు.
"నాన్నగారి పాత సామాన్ల దుకాణం
చూసుకుంటాను."
ఆఖరు బెంచి సి.ఎన్. రాజేష్ అన్నప్పుడు
అందరూ గొల్లుమని నవ్వారు.
ఈ రోజు అతగాడు న్యూజెర్సీలో
డాక్టరుగా, మైక్రోబయాలజీలో
రీసెర్చ్ చేస్తున్నాడు.
"ఫ్లయిట్ తోలుతాను" అని
అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తిన
జస్టిన్ చెల్లబాబు
పబ్లిక్ సర్వీస్ పరీక్షలు వ్రాసి
గుమాస్తాగిరీ వెలగబెడుతున్నాడు.
అణుశక్తి శాస్త్రవేత్తనవుతానని అన్న నేను
కవితలు వ్రాస్తున్నాను.
జీవితపు సుడిగాలి
అందరినీ దిశ మార్చి వేయగా
"ఉపాధ్యాయుడిని అవుతాను" అని చెప్పిన
గుండు సురేష్ మాత్రం
మేము చదివిన అదే స్కూలులో
టీచరుగా ఉన్నాడు.
"అనుకున్న పనినే చేస్తున్నావు,
ఎలా వుందిరా మామా?" అడిగాను.
చాక్‌పీసు నుసి అంటుకున్న వేళ్ళతో
నా చెయ్యి పట్టుకుంటూ,
"చదువయిన తరువాత
మీరేం అవబోతున్నారని
నా విద్యార్థులను
అస్సలు అడగడం లేదురా!" అన్నాడు

**తమిళం : ఎన్. ముత్తుకుమార్**

## జగనన్న అమ్మ ఒడి పథకానికి నూతన మార్గదర్శకాలు జారీ: కృష్ణాజిల్లా డిఇఓ తాహేరా సుల్తానా.. !



మచిలీపట్నం టౌన్ జూన్ 26: ప్రజాపాలన : జగనన్న అమ్మఒడి పథకానికి ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు కృష్ణాజిల్లా డిఈఓ తాహేరా సుల్తానా ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 సంవత్సరం లో ఈ పథకం అమలుకు ప్రభుత్వం తాజాగా మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. తమ పిల్లలను పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు పంపుతున్నతల్లుల/ సంరక్షకుల ఖాతాల్లో అమ్మఒడి నగదును జమ చేయనున్నారన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన రెడ్డిఈ నెల 28నఅమ్మఒడి పథకమును ప్రారంభించనున్నారన్నారు. కుటుంబంలో చదువుకుంటున్న పిల్లలు ఎంతమంది అయినా ఏటా రూ.15 వేలు చొప్పునసంఖ్యతో సంబంధం లేకుండా తల్లి/ సంరక్షకులుపొందవచ్చని, అమ్మఒడి కింద ఇచ్చే రూ.15 వేల నుంచి పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణ నిధికోసం .2వేలు రూపాయలు మినహాయిస్తూ, మిగతా 13వేలు రూపాయిలు మాత్రమే తల్లుల, సంరక్షకుల బ్యాంక్ ఖాతా నందు జమ చేస్తారన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న పథకాలు పై అవగాహన కలిగేలా అన్నిప్రభుత్వ నిర్వహణ పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించాలన్నారు. ఈ సమావేశానికికమిటీలోని సభ్యులందరినీ తల్లిదండ్రులందరినీ, విద్యార్థులను మరియు గ్రామపెద్దలనుఆహ్వానించవలెనని డి.ఈ. ఓ.తెలిపారు. ఈ కార్యక్రమం పండుగ వాతావరణములో జరుగు విధంగాతగు చర్యలు తీసుకోవల్సినదిగా సంబంధిత ఉప విద్యాశాఖాధికారులు/ మండలవిద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులకు తాహేరా సుల్తానా తెలియజేశారు.

## తాసిల్దార్ సుగుణను మర్యాద పూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



జూన్ 26 ప్రజా పాలన గోకవరం: గోకవరం మండల నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టినటువంటి సుగుణను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ది గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు. ఈ సందర్భంగా తాసిల్దార్ సుగుణ ప్రెస్ క్లబ్ సభ్యులను ఒక్కొక్కరిని పేరుపేరున పరిచయ కార్యక్రమం చేసినారు.గోకవరం మండలంనకు సంబంధించిన ఏమైనా రెవెన్యూ సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చునని తెలిపారు.ఈ సందర్భంగా పాత్రికేయులకు ఇళ్ల స్థలముల కొరత ఎప్పటినుండో ఉందని తాసిల్దార్ దృష్టికి తీసుకురావడం జరిగింది. పాత్రికేయుల సమస్యలపై స్పందించిన తాసిల్దార్ సుగుణ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు, ప్రధాన కార్యదర్శి కర్రి శివరామకృష్ణ,అల్లాడ సింహాచలం,అమరా రాజా,గంధం బుజ్జి,పడాల వీరభద్రరావు,తోలేటి ప్రసాద్, కారాసు శివరామకృష్ణ,బత్తిన రామకృష్ణ,కొంగరపు రాజు,మెప్పెల్లి జయరాజు, కంచుమర్తి రాజశేఖర్, బాతు ఆనంద్,పెరువలి శ్యామ్,వోటపర్తి ఆనంద్,వరసాల గుబ్బరాజు,ఘని తదితరులు పాల్గొన్నారు.

## సకల హంగులతో ప్రభుత్వ పాఠశాలలు



జూన్ 26 ప్రజా పాలన గోకవరం: సకల హంగులతో సర్వాంగ సుందరంగా ప్రభుత్వ పాఠశాలలు,విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన అందించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యా కమిటీ సభ్యుల సమక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సుంకర వీరబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధి పరచడానికి ప్రభుత్వం కోట్లాది నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు.కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడులు తయారు చేస్తున్న ఘనత జగన్ను ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. విద్యార్థులు మంచి విద్యనభ్యసించి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆశాభావం వ్యక్తపరిచినారు. విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని విద్యాకమిటీ చైర్మన్ కణితి శ్రీనివాస్ అన్నారు. భవిష్యత్తుకు విద్య నాంది అని,విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి మంచి ఉద్యోగాలు సంపాదించాలని పలువురు ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పల్లాల సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు సుంకర వీరబాబు,విద్యా కమిటీ చైర్మన్ కణితి శ్రీనివాస్,తోలేటి రాంప్రసాద్,శ్రీ మాతృశ్రీ గుబ్బలమ్మా అమ్మవారి కమీటీ చైర్మన్ నరాలశెట్టి నరసయ్య,పంచాయతీ సెక్రెటరీ టంకాల శ్రీనివాస్, బిల్ కలెక్టర్ అంబటి అబ్రహం,కమిటీ డైరెక్టర్ మద్దాల లక్ష్మణరావు, దాసరి లక్ష్మి,షేక్ కరీంమున్నిశా,దుక్కదేవి, మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రఖ్యాత రోబోటిక్ బేరియాట్రిక్ అండ్ గ్యాస్ట్రో సర్జన్

# డాక్టర్ గొర్తి గణేష్ కు ప్రతిష్టాత్మక పురస్కారం



హైదరాబాద్ , ప్రజా పాలన ప్రతినిధి : ప్రఖ్యాత రోబోటిక్ బేరియాట్రిక్, గ్యాస్ట్రో సర్జన్ డాక్టర్ గొర్తి గణేష్ కు ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. కాంటినెంటల్ హాస్పిటల్ ద్వారా ప్రజలకు అత్యాధునిక రోబోటిక్ గ్యాస్ట్రో సర్జరీ సేవలందిస్తున్న ఆయనకు ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, స్టేట్ ఐకాన్స్ ఫోరం ఆధ్వర్యంలో హెల్త్ అండ్ మెడికల్ అచీవ్మెంట్ అవార్డును అందజేశారు. హైదరాబాద్ ఫిలిం ఛాంబర్ ప్రివ్యూ థియేటర్ లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ బాలీవుడ్ నటి దేబలినా దత్తా ముఖ్య అతిథిగా పాల్గొని, డాక్టర్ గణేష్ కు అవార్డును ప్రదానం చేశారు. హెల్త్ అండ్ మెడికేర్ అచీవ్మెంట్ పురస్కారం అందుకున్న డాక్టర్ గణేష్ ను కార్యక్రమ నిర్వాహకులు పుష్పగుచ్ఛం, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్టీపీసీ ఇండియా చైర్మన్ చైతన్య జంగా మాట్లాడుతూ, వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి తమ సంస్థ ద్వారా పురస్కారాలను అందిస్తున్నామని అన్నారు.

దేశ విదేశాల్లోని ప్రతిష్టాత్మక వైద్య సంస్థల్లో శిక్షణ పొంది, ఎస్ ఎస్ ఐ మంత్ర రోబోట్ తో దేశంలోనే మొట్టమొదటి రోబోటిక్ బేరియాట్రిక్ సర్జరీ చేసి ఖ్యాతి గడించిన డాక్టర్ గణేష్ కు అవార్డును అందజేయడం అనేక మంది యువ వైద్యుల్లో స్ఫూర్తినింపుతుందని తెలిపారు. స్టేట్ ఐకాన్స్ ఫోరం సెక్రటరీ వీవీఎన్ వర్మ మాట్లాడుతూ, పూర్తిగా మనదేశంలో రూపొందిన ఎస్ఎస్ఐ మంత్ర రోబోటిక్ సర్జరీ యూనిట్ ద్వారా డాక్టర్ గణేష్, గచ్చిబౌలిలోని కాంటినెంటల్ హాస్పిటల్లో సేవలందిస్తున్నారని చెప్పారు. బేరియాట్రిక్ సర్జరీలు, గాల్ బ్లాడర్ సర్జరీలు, హెర్నియా సర్జరీలను రోబోటిక్ విధానంలో నిర్వహిస్తూ అత్యంత విజయవంతమైన రోబోటిక్ సర్జన్ గా డాక్టర్ గణేష్ ఖ్యాతి గడించారని తెలిపారు. బాలీవుడ్ నటి దేబలినా దత్తా మాట్లాడుతూ, అవార్డు గ్రహీత డాక్టర్ గణేష్ తో పాటు, కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఎఫ్టీపీసీ ఇండియా-స్టేట్ ఐకాన్స్ ఫోరం పురస్కార గ్రహీత డాక్టర్ గొర్తి గణేష్ మాట్లాడుతూ, అత్యాధునిక రోబోటిక్ బేరియాట్రిక్, గ్యాస్ట్రో సర్జరీ సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవాలనేదే తన లక్ష్యమని అన్నారు. రోబోటిక్ సర్జరీ విధానం సాంప్రదాయ సర్జరీలతో పోల్చితే అత్యంత ఖచ్చితమైనదని చెప్పారు. రోబోటిక్ సర్జరీ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడమే కాకుండా ఆపరేషన్ అనంతరం పేషెంట్ త్వరగా కోలుకోగలుగుతారని డాక్టర్ గణేష్ వివరించారు. తనకు అవార్డును అందజేసిన ఎఫ్టీపీసీ ఇండియా, స్టేట్ ఐకాన్స్ ఫోరంలకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాలు, యూని ఫామ్ అమ్ముతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోండి: నాయిని సతీష్



కంచికచర్ల జూన్ 26ప్రజాపాలన ప్రతినిధి విద్యా బోధ న బృహత్తర బాధ్యత అని విద్య వ్యాపార వస్తువు కా దని జనసేన పార్టీ కంచికచర్ల మండల అధ్యక్షుడు నా యన సతీష్ పేర్కొన్నారు. ప్రైవేటు మరియు కార్పొ రేటర్ పాఠశాలల యజమానులు విద్యను వ్యాపార ముడి సరుకుగా మార్చి తల్లిదండ్రులను దోపిడీ చేస్తు న్నారని నాయన సతీష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యకర్తలు సోమవారం మండల రెవిన్యూ కార్యాల యంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో ఫిర్యా దు చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ అ ధికారంలోకి వచ్చిన వెంటనే ప్రయివేటు విద్యాసంస్థ ల్లో ఫీజులను నియంత్రిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ వాటి గురించి పట్టించుకోపోవడం పట్ల ప్రయివే టుకుకొమ్ముకాస్తున్నట్లు స్పష్టమ వుతుందనిఅన్నారు.విద్య మార్కెట్ సరుకుగా మారిన నేపథ్యంలో తల్లి దండ్రుల ఆశలను, ఆకాంక్షలను సొమ్ము చేసుకునేం దుకు ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు కాన్సెప్ట్, టెక్నో, ఇ-టెక్నో, డిజిటల్, విజువల్ వంటి పదాల మాటున దోపిడీకి గేటులెత్త డం ఆందోళన కలిగిస్తోందని రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాకమునుపే కొన్ని పాఠశాలలలో అ డ్మిషన్లు, పుస్తకాలు, యూనిఫాం పేరుతో రూ.కోట్లలో వ్యాపారాల్ని సాగిస్తున్నాయని విమర్శించారు. పాఠ్య పుస్తకాలను ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విక్ర యాలు చేయకూడదని నిబంధనలు చెబుతున్నా ప ట్టించుకునే నాథుడే కరువయ్యారని నర్సరీ, యుకెజి, ఎల్కెజి నుంచి ఐదో తరగతి వరకు రూ.10 వేల నుం చి 15 వేలు, ఆరు నుంచి పదో తరగతి వరకు రూ.17 వేల నుంచి రూ.25వేల వరకు వసూలు చేస్తుండటం విస్మయాన్ని కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనిఫాం, టై, బెల్ట్, షూస్ పేరుతో వేల రూపాయ లు వసూలు చేస్తున్నారని బహిరంగంగా అక్రమ వ్యా పారం సాగిపోతున్నా విద్యాశాఖ యంత్రాంగం నిద్రమ త్తులో జోగుతుండడం విస్మయాన్ని కలిగిస్తోందని అ న్నారు. విద్యాసంస్థల యాజమాన్యాల లాబీయింగ్ కు, ప్రలోభాలకు వెరసి ప్రయివేటు పాఠశాలలు, వైపు కన్నెత్తి చూడలేని పరిస్థితుల్లో విద్యాశాఖ ఉ ందని అ న్నారు.అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలపై ఆదాయ పన్నుల శాఖ ఎందుకు దృష్టిసారించడం లేదో అర్థం కావడం లేదనే విమర్శించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి దోపిడీకి గురవుతున్న తల్లిదండ్రు లను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో తోట ఓంకార్, పుప్పాల వేణుగోపాల్, కుసునూరు నరసింహారావు, పెద్దినీడి హరిబాబు, దేవిరెడ్డి అజయ్ బాబు, బత్తిన ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

## జులై 2వ తేదీన జగ్గంపేట నియోజకవర్గంలో టిడిపి చైతన్య రథయాత్ర



కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 26: స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండల టిడిపి అధ్యక్షులతో ప్రధాన కార్యదర్శులతో క్లస్టర్ ఇన్చార్జిలతో జులై రెండో తేదీన జగ్గంపేట నియోజకవర్గం లో నిర్వహించ తలపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర పై జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జులై రెండవ తేదీన జగ్గంపేట టిడిపి కార్యాలయం నుండి భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర ప్రారంభమై ముందుగా మల్లవరం ఎత్తిపోతల పథకం సందర్శిస్తారు. గత ప్రభుత్వంలో అత్యంత ఎత్తైన ప్రదేశం లో ఉన్న మల్లవరం, మొల్లేరు, గోవిందపురం గ్రామాలకు సాగునీరు త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించి అన్ని రకాల మెటీరియల్ రప్పించడం ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేయడంపై నిరసన తెలియజేసి అనంతరం గోకవరం రోడ్డులో గల గత తెలుగుదేశం ప్రభుత్వంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మోడ్రన్ డిగ్రీ కాలేజీని సందర్శించి గత ప్రభుత్వంలో 80 శాతం పనులు పూర్తి చేసుకుని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపయోగంగా ఉన్న కాపు కళ్యాణ మండపం, ఇండోర్ స్టేడియం సందర్శించి నాలుగు సంవత్సరాలలో ఈ వైసీపీ ప్రభుత్వం ఏమి చేసిందని సెల్ఫీ చాలెంజ్ ఇవ్వడం జరుగుతుందని అనంతరం తాళ్లూరు పుష్కర పంప్ హౌస్ ను సందర్శించి రైతులు ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం తాళ్లూరు లిఫ్ట్ ను నిరుపయోగంగా వదిలేయటంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు. తరువాత రచ్చబండ నిర్వహించి బస్సు యాత్ర పూర్తి చేస్తారని దీనికి నియోజకవర్గం నాయకులందరూ విజయవంతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు మంగ రౌతు రామకృష్ణ, కన్నబాబు అడపా భరత్ ఉంగరాల రాము పైడిపాల సూరిబాబు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, పాఠం శెట్టి మురళీకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, తూము కుమార్, కుర్ల చిన్నబాబు, రేఖ బుల్లి రాజు, దిడ్డి శ్రీను, సాలపు నలమహారాజు , గోడె బాల పాల్గొన్నారు.

## డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 26 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లో 30వ వార్డ్ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార డ్రైనేజ్ పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వి ప్ నియోజకవర్గ సామినేని ఉదయభాను సోమ వా రం నాడు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా అన్ని వా ర్డులలో డ్రైనేజీ మరియు సీసి రోడ్లు నిర్మాణాలు చేప ట్టడం జరుగుతుందని అని అన్నారు,పట్టణ సుందరీ కరణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి ముందుకు వెళ్ళడం జరుగుతుందని తెలిపారు.నిర్మాణ విషయం లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో 30 వ వార్డు కౌన్సిలర్ పందుల రోశయ్య,ఎ స్టీ ఆర్ జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు మోరే వినో ద్, వత్సవాయి వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు, చి ల్లకల్లు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి...



మంగళగిరి ప్రజా పాలన ప్రతినిధి : విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఆర్కే అన్నారు.మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతిలో చదువుతున్న బాలికలకు రోటరీ క్లబ్ తాడేపల్లి వారి ఆధ్వర్యంలో సైకిల్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ పేదరికం వల్ల ఏ ఒక్కరు విద్యకు దూరం కాకూడదని దేశ చరిత్రలోనే గొప్పగా పనిచేసిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలిచిపోతారన్నారు.భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో విద్యారంగంలో పెను మార్పులు తీసుకువస్తూ విద్యారంగానికి సుమారు 60 వేల కోట్లు ఖర్చు చేశారని గుర్తు చేశారు.కుంచనపల్లి, కొలనుకొండ, మెల్లెంపూడి గ్రామాల నుండి మూడు కిలోమీటర్ల మేర ప్రయాణించి పాఠశాలకు వస్తున్న 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు రోటరీ క్లబ్ తాడేపల్లి వారు దాతృత్వంతో రూ. 3.5 లక్షల ఖర్చు చేసి సైకిల్ అందించడం అభినందించదగిన విషయం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు దాతల సహకారం తో సమాజంలో ఉన్నతంగా తీర్చిదిద్దబడాలని ఆకాంక్షించారు.విద్యార్థి జీవితంలో 10వ తరగతి ఒక ఘట్టమని, మన జీవిత గమ్యంలో ఒక పునాది కాబట్టి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పాఠశాలకు చెందిన ఉదయ నాగలక్ష్మి జిల్లావ్యాప్తంగా రెండో ర్యాంకు సాధించడం గర్వకానమని ఆ విద్యార్థిని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే పరీక్ష ఫలితాల్లో మొదటి స్థానంలో నిలవాలని, విద్యార్థులు దీనిని సవాలుగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ప్రెసిడెంట్ మున్నంగి వివేకానంద రెడ్డి, రోటరీ క్లబ్ ప్రతినిధులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశు మిత్రలకు కనీస వేతనం చెల్లించాలి

**సి ఐ టి యు జిల్లా అధ్యక్షుడు దుంపల రంజిత్ కుమార్ డిమాండ్**



మంచిర్యాల టౌన్, జూన్ 26, ప్రజాపాలన: పశు మిత్రలకు కనీస వేతనం చెల్లించాలని పశు మిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దుంపల రంజిత్ కుమార్ అన్నారు. సోమవారం రోజున రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరవధిక దీక్ష చేసి అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో గత 8 సంవత్సరాలు గా పశుమిత్ర వర్కర్స్ పనిచేస్తున్న గ్రామీణ ప్రాంతాల్లో మూగజీవాలకు సోకే వ్యాధులకు వైద్యం అందిస్తున్న పశుమిత్రలను ప్రభుత్వం వెంటనే కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు యూనిఫామ్ లు మెడికల్ కిట్ ఇవ్వాలని అన్నారు. జిల్లా అధ్యక్షురాలు ఈ.శ్రీలత మాట్లాడుతూ పశువులకు వైద్యం అందించడానికి మమ్మల్ని ఐకేపీ సెంటర్ల నుండి ట్రేనింగ్ ఇచ్చారు కానీ ఎలాంటి వేతనం నిర్ణయం చేయలేదు రాష్ట్రంలో మంత్రులకు ఎమ్మెల్యేలకు జీతాలు పెంచిన ప్రభుత్వం మాకు జీతాలు ఇవ్వడానికె డబ్బులు లెవా..? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాగమణి యూనియన్ జిల్లా కార్యదర్శి రాజేశ్వరి జిల్లా కోశాధికారి జ్యోతి సరిత జిల్లా ఉపాధ్యక్షులు శ్రీలత సరోజ జిల్లా సహాయ కార్యదర్శులు మాధవి లక్ష్మి మల్లికా రాజేశ్వరి నీరజ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరకాలనీ పోచమ్మ దేవాలయ కమిటీ నూతన అధ్యక్షులుగా కప్పల వెంకటేష్ గౌడ్



మేడిపల్లి, జూన్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ సర్కిల్లోని చిలకానగర్ డివిజన్ ఆదర్శనగర్ వెంకటేశ్వర కాలనీ శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ నూతన అధ్యక్షులుగా కప్పల వెంకటేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగాఅత్తుల సోమయ్య, మార్కపురం వీరయ్య, నిడిగొండ సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా యాసోజు నర్సింహ్మాచారి,సంయుక్త కార్యదర్శిలు కొమ్మిది రవీందర్ రెడ్డి,గట్ల వెంకన్న ఏదోజు రాజుచారి, రామకృష్ణగౌడ్,కార్యవర్గ సభ్యులుకె. వెంకటరమణ ఆదెపు నరేష్ కుమార్, చిలక రత్నయ్య జరుపుల తారాసింగ్ నాయక్,సలహాదారులు కండాల వెంకటాచారి, కర్ల మధుసూధన్ రెడ్డి, సి. హెచ్. బ్రహ్మాచారి కె.అనీల్ కుమార్ ఎన్నికయ్యారు.

## కొండ జయలతమ్మ స్మారకర్థం మహిళా అభివృద్ధి కేంద్రం ప్రారంభం

**కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ. కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.**

చేవెళ్ల జూన్ 26, (ప్రజాపాలన): చేవెళ్ల మండలం ధర్మ సాగరం గ్రామంలో జస్టిస్ కొండా మాధవ రెడ్డి ఫౌండేషన్ గారి ఆధ్వర్యంలో



మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి అమ్మ గారి స్మారకర్థం " జయలతమ్మ మహిళ అభివృద్ధి కేంద్రం" ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా అమ్మ జయలతమ్మ జ్ఞాపకార్థం ప్రారంభించిన మహిళా అభివృద్ధి కేంద్రం ఎంతో మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడమ లక్ష్యం అని మహిళలు వంటింటికీ పరిమితం కాకుండా ప్రతి రంగంలో ముందుకెళ్లాలని మహిళా అభివృద్ధి శిక్షణ కేంద్రంలో కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పిస్తామని, బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళలు ఆర్థిక అభివృద్ధి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పద్మ గారు, దేవుని ఎర్రవల్లి సర్పంచ్ మాణిక్ రెడ్డి గారు, బిజెపి నాయకులు ప్రకాష్ కంజర్ల గారు, దేవర పాండురంగారెడ్డి,అనంతరెడ్డి,, గుర్రాల శ్రీపాల్ రెడ్డి, గౌండ్ల కృష్ణ గౌడ్, కుంచం శ్రీనివాస్, అదెట్ల శ్రీనివాస్, కుమార్ గౌడ్, సామ కృష్ణారెడ్డి పాలమాకుల రవీందర్ ,పత్తి సత్యనారాయణ, బండారి చంద్రశేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి,కృష్ణమోహన్, మధుకర్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, సంగా రెడ్డి, చంద్రా రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జులై 15 వరకు అపరాల పంటలు సాగు చేయవచ్చు..: వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రుక్మిణి దేవి



మధిర, జూన్ 26 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో గ్రామాల్లో ఉన్న రైతులకు విజ్ఞప్తిఅపరాల పంటలను జూలై 15వ తేదీ వరకు విత్తుకోవచ్చునని మధిర వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె రుక్మిణి దేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం 20 రోజులు ఆలస్యంగా వర్షాలు కురవడం వలన జులై 15 వరకు అపరాల విత్తనాలను విత్తినప్పటికీ ఎటువంటి ఇబ్బంది ఉండదు అన్నారు. కంది పంటను మొక్కల సాంద్రత పెంచి ఆగస్టు 15 వరకు విత్తుకోవచ్చు అన్నారు. కంది పంటను పత్తి, మొక్కజొన్న పంటలలో అంతర పంటగా 1:4 లేద 1:6 సాగు చేయవచ్చునన్నారు. అదేవిధంగా పెసర మినుము పంటలలో 1:2 నిష్పత్తిలో, పత్తిలో 1:7 నిష్పత్తిలో నాటాలన్నారు. మిర్చి పంట సాగుకు ముందు పెసర వేసి కలియదున్నితే పంట మార్పిడి జరిగి భూసారం పెరగడంతో పాటు చీడపీడలు తక్కువగా ఆశించే అవకాశం ఉంటుందన్నారు. డబ్ల్యూ జి ఎల్ 962 స్వల్పకాల వరి పంట విత్తనాలు పరిశోధనా స్థానంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రకటన చేసిన వారిలో ఎంటమాలజీ శాస్త్రవేత్త కొత్తపల్లి నాగస్వాతి ఉన్నారు.

## విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలి: బోనకల్ ఎస్సై బోల్లెద్దు సాయికుమార్




బోనకల్ , జూన్ 26 ప్రజాపాలన ప్రతినిధి: విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని ఎస్సై బోల్లెద్దు సాయికుమార్ అన్నారు.మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై బోనకల్ ఉన్నత పాఠశాల నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీసులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయికుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం ఎక్కువగా యువత వినియోగిస్తుందని దీనివలన ఎంతో ప్రమాదం అన్నారు. ప్రధానంగా పట్టణాలలో ఇటువంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని వీటి వినియోగం, అక్రమ రవాణా పట్ల నిత్యం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. యువత తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు. డ్రగ్స్, గంజాయి, నల్ల మందు వంటి వినియోగం ఎంతో ప్రమాదకరం అన్నారు. మండలంలో ఇటువంటి సంఘటనలు ఏమైనా జరిగితే స్థానిక ప్రజల వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అనంతరం ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు ఎస్ఐ సాయికుమార్ అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ సర్పంచ్ బుక్య సైదా నాయక్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్, హెడ్ కానిస్టేబుల్ అద్దంకి ఆనంద్ కుమార్, కానిస్టేబుల్ బానోతు కృష్ణ ,బోనకల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కి ఫిర్యాదు



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి రంగా రెడ్డి జిల్లా,అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గౌరెల్లి గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ 182 లో ఎ:0.37 గుంటలు,సర్వే నం?195 లో ఎ:6.15 గుంటలు, సర్వే నం?206 లో ఎ:2.00 గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు అని బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ గారు రంగా రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ తిరుపతి రావు గారిని కలిసి ఫిర్యాదు చేశారు ఈ విధంగా వారు మాట్లాడుతూ గౌరెల్లి గ్రామం సర్వే నం-182లో ఎ:0.37 గుంటల ప్రభుత్వ భూమిలో రంగ శ్రీనివాస్ మరియు అతని కుటుంబ సభ్యులు కబ్జా చేసి రూములు నిర్మిస్తున్నారు అని మరియు సర్వే నం-195 లో ఎ:6.15 గుంటల ప్రభుత్వ భూమిని అధికారులు పి.ఓ.టి లో వేసి ఇంతకు ముందే సీజ్ చేసినారు.అట్టి భూమిలో లెక్కల విఠల్ రెడ్డి తండ్రి లేట్ నర్సింహ రెడ్డి గారు ఆ భూమికి ఉన్న గేట్ ను అక్రమంగా విరగ్గొట్టి గత 2 సంవత్సరాలు గా దున్నుకోవడం జరిగుతుంది.అట్టి భూమికి కోర్ట్ లో కేస్ కూడా నడుస్తుంది.కాబట్టి ఇట్టి ప్రభుత్వ భూమిని కాపాడి బోర్డ్ లు పెట్టి,అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాల్సిందిగా ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది అని చెప్పారు.ఇదే గ్రామం సర్వే నం-206లో ఎ:1.00 గుంటలు గల జడ్పీ రోడ్డు కు అనుకోని ఉన్న ప్రభుత్వ భూమిని ఎం.డి.అక్బర్ అలీ ఖాన్,జిల్లా కోఆప్షన్ సభ్యులు అక్రమంగా కబ్జా చేసి అనుభవిస్తున్నారు.కాబట్టి అట్టి ప్రభుత్వ భూమిని సర్వే చేసి బోర్డులు ఏర్పాటు చేసి అతిక్రమించిన ఎం.డి అక్బర్ పైన చర్యలతో పాటు కేస్ లు నమోదు చెయ్యవలసిందిగా అడిషనల్ కలెక్టర్ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది అని చెప్పారు..ఇదే సర్వే నెంబర్ లో అక్రమంగా %గ్రా% రోడ్డు కు అనుకోని ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసి సీసీ రోడ్డు వేస్తున్నారు ఆర్డీవో కి, ఎమ్మార్వో కి, కలెక్టర్ గారికి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని కూడా ఫిర్యాదు లో పేర్కొనడం జరిగింది అని చెప్పారు. ప్రభుత్వ భూములను కాపాడకపోతే బి.ఎస్.పి పార్టీ తరుపున పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో..అసెంబ్లీ కార్యదర్శి యంజాల ప్రహ్లాద్, అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి చిత్రం కృష్ణ, ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు బంగారిగల్లా మహేందర్, చెంచల దన్ రాజ్, చెంచల చిరంజీవి, పాల్గొన్నారు .

## మాదక ద్రవ్యాలపట్ల విద్యార్థులు యువత దూరంగా ఉండాలి: ఎస్సై ఆరోగ్యం




సైదాపూర్ / ప్రజా పాలన జూన్ 26:విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడంగా దానికి దూరంగా ఉండి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలని ఎస్సై ఆరోగ్యం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు యువతకు మాదకద్రవ్యాలపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు .ఉన్నత చదువు చదువుకొని ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, కుటుంబానికి పేరు తేవాలని కోరారు. అవగాహన ర్యాలీ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా మారకద్రవ్యాలు వాడద్దు ,గంజాయి లాంటివి, సైబర్ నేరాల పట్ల విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యువత విద్యార్థులు పక్కదారి పట్టద్దనే విద్యార్థులచే అవగాహన ర్యాలీ కల్పించినట్లు స్థానిక ఎస్సై జున్ను ఆరోగ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు ఖిరున్నిస బేగం ఉషాశ్రీ సమ్మిరెడ్డి రఘురాములు, పద్మ,, దుస్స రాజు, మజర రమాదేవి, ఆగన్న, ఐలయ్య శ్రీనివాస్, రవి, కృష్ణ హరి, పోలీస్ సిబ్బంది రవీందర్, అంజన్న ,సర్వరాజ్, రాములు ,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## ఎండీ జాఫర్ కు నివాళులర్పించిన సీపీఎం నాయకులు..




తల్లాడ, జూన్ 26 (ప్రజాపాలన న్యూస్):సీనియర్ పాత్రికేయులు ఎండీ బహదూర్ తండ్రి, తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన ఎండీ జాఫర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు తాతా భాస్కర్ రావు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళు లర్పించిన వారిలో పొట్టేటి జనార్దన్ రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, నాయకులు గుంటుపల్లి వెంకటయ్య, శీలం శ్రీనివాసరెడ్డి, అమర్లపూడి భవాని తదితరులు ఉన్నారు.

## జెఈఈ మెయిన్స్ ర్యాంక్ సాధించిన మల్లికకు అభినందన వెల్లువ.

**ఆర్థిక సహాయం అందించిన రాచమల్ల సిద్దేశ్వర్**



చేవెళ్ల జూన్ 26,(ప్రజాపాలన ):చేవెళ్ల మండలంలోని దామరగిద్ద గ్రామానికి చెందిన ఎర్పుల మల్లిక చేవెళ్ల పట్టణానికి చెందిన సార్ల అనూష ఇద్దరు జెఈఈ మెయిన్స్ లో ర్యాంక్ సాధించిన విషయం తెలుసుకొని దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా ఆధ్వర్యంలో రచ్చమల్ల సిద్దేశ్వర్ విద్యార్థులను సన్మాంచి ఒక్కరికి 10,000/-ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరచ్చమల్ల చెనమ్మ ట్రస్ట్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటాము, గతంలో కూడా చాలా కార్యక్రమాలు చేసాము అని 2016 నుంచి ట్రస్ట్ ద్వారా సేవ కార్యక్రమాలు చేస్తున్నాము అని భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేస్తాము అన్నారు.ఈ కార్యక్రమంలో ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడ్డాల ప్రభాకర్,నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి బురాన్ సురేష్,చేవెళ్ల వార్డ్ సభ్యులు మల్గరి మల్లారెడ్డి, చేవెళ్ల పట్టణ పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,మొయినాబాద్ మండల సీనియర్ నాయకులు మందడి రాఘవరెడ్డి, బండారి చంద్రారెడ్డి, పులగల్ల కుమార్,నాగిరెడ్డి గూడ శ్రీకాంత్ రెడ్డి, అజిత్ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు చెంగలి వెంక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి విత్తనాల కొనుగోలు పై రైతులకు ఎద్దుల జత పంపిణీ



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 26 (ప్రజాపాలన,ప్రతినిధి) : గత సంవత్సరం ఆసిఫాబాద్ మెహర్ సాయి ఫర్టిలైజర్ లో మహారాష్ట్రకు చెందిన రైతు పరమేశ్వర్ రాథోడ్ ప్రభాత్ సీడ్ వారి సూపర్ కాట్ పత్తి విత్తనాలు కొనుగోలు చేశారు. అందులో ఉన్న బర్కోడ్ స్కాన్ చేయగా లక్కీ డ్రా లో మొదటి బహుమతిగా ఎద్దుల జతని గెలుపొందారు. ఈ సందర్భంగా సోమవారము ఆసిఫాబాద్ మండలంలోని బూరుగుడా కళావతి ఫర్టిలైజర్ ఆవరణలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గెలుపొందిన రైతుకు ఎద్దుల జతని మరియు ద్వితీయ బహుమతి గా బ్యాటరీ పంపులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెహర్ సాయి, ఫర్టిలైజర్ ప్రొప్రైటర్ తాటి పెల్లి ఆశిష్, ప్రభాత్ సీడ్స్ డిప్యూటీ రీజియోనల్ మానేజర్ పోలోజు రమేష్ ,సేల్స్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, కళావతి ఫెర్టిలైజర్ ప్రోపరేటర్ మహేందర్ యువ నాయకుడు ఆవిడపు ప్రణయ్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు లోకేష్**



ఆసిఫాబాద్ జూన్ జూ 26 (ప్రజాపాలన,ప్రతినిధి) : మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు కార్యాలయంలో నాయకులు సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను కంపెనీ యాజమాన్యం పరిష్కారం చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కనీస వేతనాల జీవో అమలు చేయకుండా, పిఆర్సి జీవో 65 ని అమలు చేయకుండా, తక్కువ వేతనాలతో యాజమాన్యం వ్యక్తి చాకిరి చేయించడాన్ని కాంట్రాక్ట కార్మిక సంఘం సిఐటియు వ్యతిరేకిస్తుందన్నారు. సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, కాంట్రాక్టర్ల వేధింపులు ఆపాలని, అదనంగా పనులు చేయించరాదని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుకర్, అంబాజీరావు, దేవేందర్, హరీష్,బాలేష్,క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి



మధిర జూన్ 26 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరు బడ్జెట్ తీసుకోవాలని దానిని వ్యతిరేకంగా మధిర ఎస్హెచ్ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ట్రైనింగ్ ఐపీఎస్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ,మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ మురళి , మున్సిపాలిటీలో ఎస్సై సతీష్ కుమార్, పట్టణ అడిషనల్ ఎస్సై కవిత, మరియు సిబ్బందితో కలిసి కాలేజీ విద్యార్థిని విద్యార్థులతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించినారు, ఈ యొక్క కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 1993/94 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ వంతుగా పాఠశాలకు లైబ్రరీ బుక్స్ అందజేత



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల పరిదిలోని రాయపోల్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993/94 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు కలిసి తాము జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన తాము చదువుకున్న పాఠశాలకు ఏదైన మంచి చేయాలనీ కృతనిశ్చయంతో ముందుకు రావడం జరిగింది. పాఠశాల ప్రదానోపాద్యాయులుగారిని కలిసి పాఠశాలకు ఏమైనా మావంతు సహాయం చేయడానికి మేము మీ ముందుకు వచ్చామని కోరడం జరిగింది .పాఠశాలకు లైబ్రరీ బుక్స్ పెట్టుకోవడానికి రెండు లైబ్రరీర్యాక్స్ కావాలని ప్రదానోపాద్యాయుడు కోరడం జరిగింది.మా బ్యాచ్ లో కొమ్మిడి చంద్రశేఖర్ రెడ్డి పోల్కంపల్లి ముందుకు వచ్చారు. తాను చదివిన పాఠశాలకు తనవంతు సహాయం చెయ్యడానికి అవసరమైన సామాగ్రి ఎంతనై సరే అని ముందుకు వచ్చారు మనకంటే సీనియర్ బ్యాచ్ వారు కానీ జూనియర్ బ్యాచ్ వారు కానీ ఈ ప్రేరణతో ముందుకు రావాలని పాఠశాల లలో నేలకొన్న సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కారీక్రమంలో సర్పంచ్ గంగిరెడ్డి బలవంత్ రెడ్డి ప్రదానోపాద్యాయులు శ్రీనివాస్ బాబు విద్యాకమిటీ చైర్మన్ శ్రీమతి హనుమాండ్ల అరుణ . విద్యార్థులు జిలకపల్లి ప్రదీప్ రెడ్డి, దొండ మహేందర్ రెడ్డి, బొడ్డు సుధర్శన్ రెడీ గుండ్ల భాస్కర్ గౌడ్, గుండ్ల అశోక్ గౌడ్,రజిత,వనిత,హరికృష్ణ,అశోక్‌గౌడ్.ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్ ను కలిసి మెమోరండం అందజేత గొర్ల మేకల పెంపకదారుల సంఘం నాయకులు



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 26 ప్రజా పాలన ప్రతినిధి: ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు గొర్ల మేకల పెంపక దారుల సంఘం జిల్లా కార్య దర్శి ఏ మల్లేష్ అధ్యక్ష తన ధర్నా జరిగింది.డిప్యూటీ తాసిల్దార్ కలసి న మెమోరాండం అందజేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రైతు సంఘం జిల్లా కార్య దర్శి బి మధు సుదన్ రెడ్డి వ్యకాస జిల్లా అధ్యక్షులు పి అంజయ్య గార్లు పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు పెన్షన్లు అందక రేషన్ కార్డులు లేక డబల్ బెడ్ రూమ్ రాక అనేకమంది గ్రామాలలో సతమతమవుతున్నారని వారు తెలిపారు అవే కాకుండా ధరణి వెబ్సైట్ వచ్చి రైతులకు నానా ఇక్కట్లు పడుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని వారన్నారు. ప్రజా సమస్యలు తీర్చకపోతే మరింత ఉద్యమం రేకెత్తిస్తామని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో ధర్మన్న గూడ సర్పంచి ఎం భాషయ్య ప్రజాసంఘాల నాయకులు సి పుష్ప, చందు నాయక్, ఏ జంగయ్య, ఎం వినోద్, ఎం జంగయ్య, ఎం శ్రీమన్నారాయణ, ఎం రాములు ,పి వెంకటయ్య, యు జంగయ్య, ఎస్సార్ ఆంజనేయులు, ఎం మహేందర్, బి శ్రీశైలం, కే వినోద్ ,బి మల్లేష్ , ఎన్ భూగ్గారాములు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల విద్యాభివృద్ధికి కేరాఫ్ కేసీఆర్ సర్కార్



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో బీసీల సమగ్ర విద్యాభివృద్ధికి కేరాఫ్ కేసిఆర్ సర్కారేనని భారత రాష్ట్ర సమితి యువ నాయకులు కానుగుల మహేష్ కొనియాడారు ప్రభుత్వం మంజూరు చేసిన 17 డిగ్రీ గురుకులాల పట్ల వర్షం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం వల్లే బీసీ గురుకులాల సంఖ్య 19 నుంచి 327కి పెరిగిందని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల జీవితాల్లో విద్య ద్వారా సమూల మార్పులు తెస్తున్న ఘనత కేసిఆర్ దే నని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల కోసం ప్రవేశపెడుతున్న కెసిఆర్ ని చూసి మింగుడు పట్టలేకనే ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజల్లో తమ ఉనికిని కాపాడుకోవడం కోసం తెలంగాణ ప్రభుత్వం పైన కెసిఆర్ కుటుంబం పైన అనేక ఆరోపణలు విమర్శలు చేస్తున్నారు. ఎవరెన్ని విమర్శలు చేసిన కేసీఆర్ మాత్రం నిరుపేదల పక్షపాతి అని ఆయన అన్నారు.

## తపాలా శాఖ ఆధ్వర్యంలో రూ.10 లక్షలు ప్రమాద బీమా



మధిర జూన్ 26 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మడిపల్లి గ్రామంలోతపాలా శాఖ ఆధ్వర్యంలో రూ. 10 లక్షలు ప్రమాద బీమా సౌకర్యంతో పాటు, పలు సేవలు అందుబాటులో ఉన్నాయని మధిర సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ విబాజీబాబు తెలిపారు. సోమవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు తపాల శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ప్రమాద బీమా సౌకర్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాటా, బజాజ్ సంస్థల అనుసంధానంతో తపాల శాఖ ఈ బీమా సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. టాటా సంస్థ ద్వారా రూ. 399, రూ. 299 బీమా సౌకర్యం తో పాటు, బజాజ్ సంస్థ ద్వారా రూ. 396, రూ. 258 బీమా సౌకర్యాలు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. టాటాప్రీమియం రూ. 399 చెల్లించిన వారికి ప్రమాదవశాత్తు మరణిస్తే లేదా శాశ్వత అంగవైకల్యానికి రూ . 10 లక్షలు, అవుట్ పేషంట్ బెన్ఫిట్ రూ. 30 వేలు, ఇన్ పేషెంట్స్ కు బెనిఫిట్ 60 వేలు, పిల్లల చదువుకు గరిష్టంగా ఒక లక్ష వరకు, అంత్యక్రియలకు ఖర్చులు 5000, ప్రయాణ ఖర్చులు రూ. 25000 అందించడం జరుగుతుందని తెలిపారు. టాటా ప్రీమియం రూ. 299 ప్రీమియం చెల్లించిన వారికి ప్రమాదవశాత్తు మరణిస్తే లేదా శాశ్వత అంగవైకల్యానికి రూ. 10 లక్షలు, అవుట్ పేషంట్ బెనిఫిట్30 వేలు, ఇన్ పర్మినెంట్ బెనిఫిట్ 60 వేలు అందించనున్నట్లు తెలిపారు. బజాజ్ ప్రీమియం రూ. 396 చెల్లించిన వారికి ప్రమాదవశాత్తు మరణిస్తే లేదా శాశ్వత అంగవైకల్యానికి రూ. 10 లక్షలు, అవుట్ బెన్ఫిట్ పేషంట్ 30 వేలు, ఇన్న్ ఫర్ బెనిఫిట్ 60 వేలు, పిల్లల చదువుకు గరిష్టంగా ఒక లక్ష వరకు, అంత్యక్రియల ఖర్చులకు రూ. 5000, ప్రయాణ ఖర్చులు రూ . 25000 తోపాటు, రూ. 258 ప్రీమియం పాలసీ చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణిస్తే లేదా శాశ్వత అంగవైకల్యం బెనిఫిట్ – 10 లక్షలు, వైద్య ఖర్చులకు రూ. 60 వేలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. తపాలా శాఖ ద్వారా అందిస్తున్న ఈ ప్రమాద బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ టి. వరలక్ష్మి, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శివరాజు శ్రీనివాసరావు, సుధీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మహాజన సంపర్క్ అభియాన్ ఇంటింటి కార్యక్రమం



మధిర జూన్ 26 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మధిర అసెంబ్లీ పరిధిలోని మధిర మున్సిపాలిటీ నందు 13, 14, 15 వార్డులలో మెయిన్ రోడ్ లో ఉన్నటువంటి వ్యాపార వర్గాల వారికి మరియు 16వ వార్డులో బూత్ నెంబర్ 169, 171 లలో బిజెపి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర ఇన్చార్జి కుంచం కృష్ణారావు ఆధ్వర్యంలో సహచర బిజెపి నాయకులతో ప్రచారం నిర్వహించారుప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరముల సుపరిపాలన, ప్రజా సంక్షేమ పథకాలను అంత్యోదయ స్ఫూర్తితో గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా పేదలకు ఉచిత రేషన్ ద్వారా బియ్యం పంపిణీ, నిరుపేదలకు జన్ దన్ బ్యాంక్ ఖాతాలు, వీధి వ్యాపారులకు ముద్ర లోన్స్, కిసాన్ యోజన, ఫసల్ బీమా, ఎరువుల సబ్సిడీ, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భీమా కవరేజ్ ,స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లు, ప్రధానమంత్రి ఉ జ్వల యోజన ద్వారా ఎల్పిజి కనెక్షన్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిరుపేదలకు పక్కా ఇల్లుఇస్తున్న ఘనత బిజెపి ప్రభుత్వాన్నిదని కుంచం కృష్ణారావు తెలిపారు ఇంకా అనేక కార్యక్రమాలు భారతీయ జనతా పార్టీ చేపట్టినది కావున తెలంగాణలో బిజెపికి అధికారం ఇవ్వాలని, బిజెపితోనే తెలంగాణలో గ్రామ ,పట్టణ, మున్సిపాలిటీల లో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా నాయకులు పథకాలను కరపత్ర ద్వారా ప్రతి ఇంటికి అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, కోన నరసింహారావు, ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కనపర్తి ప్రకాష్, పట్టణ ఉపాధ్యక్షులు మాదిరాజు సాయిరాం, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కుక్కల రాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## శిథిలావస్థలో ఉన్న ఐటీఐ కళాశాలను మరమ్మతులు చేయాలి: బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్



మంచిర్యాల టౌన్, జూన్ 26, ప్రజాపాలన: జిలా మందమర్రి లో శిథిలావస్థలో ఉన్న ఐటీఐ కళాశాలను మరమ్మతులు చేయాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మందమర్రి ఎంపీడీవో కార్యాలయం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మందమర్రి లోని 3 వ జోన్ లో పాత ఐటీఐ కళాశాల నిరుపయోగంగా ఉండి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని, ఆ భవనని కి మరమ్మతులు చేసి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చేసి విద్యార్థులకు కేటాయించాలని అన్నారు. ఓ వర్గం ఆ ప్రదేశాన్ని తమ సొంతం చేసుకోవాలని పలు విధాలుగా ప్రయత్నిస్తున్నారు అని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## షాబాద్ "ఏబివిపి" బంద్ విజయవంతం

**అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**





ప్రజా పాలన ప్రతినిధి షాబాద్‌లి షాబాద్ మండల కేంద్రంలోని ఏబీవీపీ ఇచ్చిన పిలుపుమేరకు విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. లిఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్ళెం సూర్య ప్రకాష్‌లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని, షాబాద్ ముఖ్య కూడలిలో బంద్ అనంతరం నిరసన తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు అందించడంలో విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఒకవైపు వర్షానికి ప్రహరీ గోడలు పడిపోతుంటే మరోవైపు దశాబ్ది ఉత్సవాలు అని చెప్పి హంగులు ఆర్భాటాలు చేస్తుంది ప్రైవేటు పాఠశాలలో ఫీజులు నియంత్రించాలని, అధిక ఫీజులతో పాటు అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫామ్స్ అధిక రేట్లతో అమ్ముతూ పాఠశాలలో ఒక వ్యాపారం నడుస్తుంది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి డిమాండ్ చేసింది. ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు విద్యాశాఖ లో ఇన్ని సమస్యలున్నా విద్యా శాఖ మంత్రి గాని, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు కానీ కనీస స్పందన లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించే వరకు ఎబివిపి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ సందిపని ఇంఛార్జి శ్రీకాంత్, బాలు, మధుకిరన్, అభినవ్, మల్లేష్, తదితరులు పాల్గన్నారు.

## ఆళ్లపాడు గ్రామంలో వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం



బోనకల్ ,జూన్ 26 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో సోమవారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు చేతుల మీదుగా ప్రారంభించారు. బోనకల్ పశు వైద్యాధికారి డాక్టర్ వై. అన్వేష్ ఆధ్వర్యంలో పశు వైద్య సిబ్బంది గ్రామంలోని గొర్రెలు మేకలకు చిటికె రోగం వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరిగినది. గ్రామ పెద్దలను ఉద్దేశించి వాన కాలం సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు గురించి వారికి అవగాహన కల్పించడం జరిగినది. అలాగే రెండో విడత గొర్రెలు పంపిణీ కార్యక్రమం గురించి యాదవ సోదరులకు పూర్తి వివరాలు తెలియ చేసినారు. డీడీలు కట్టని వారు త్వరగా కట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది నాగేంద్ర కుమార్, లైవ్ స్టాక్ అసిస్టెంట్. శ్రీకాంత్, గోపాల్ మిత్రులు నాగేశ్వరావు,అశోక్,కృష్ణవేణి,త్రివేణి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మధిర రూరల్ జూన్ 26 ప్రజాపాలన ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మున్సిపాలిటీ లో రిటైర్డ్ ఉద్యోగులు ప్రదర్శన నిర్వహించిన అనంతరం స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రాన్ని ఆ సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పారుపల్లి వెంకటేశ్వరరావు, చిన్నంశెట్టి మందయ్య లు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో ఈ. హెచ్.ఎస్. ను హెల్త్ స్కీము అమలు చేయాలని, కరువుబత్య బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 2వ పిఆర్‌సి అమలు చేయుటకు కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కాలం వీరభద్రం, మాధవరపు నాగేశ్వరరావు, అబ్రహం, విజయలక్ష్మి, దోర్తి, అరుణ, లక్ష్మీ నరసమ్మ, పద్మావతి ల తో పాటు పెద్ద సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు: సిఐ నాగేశ్వరరావు



మధిర జూన్ 26 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు ఎక్సైజ్ వారి ఆధ్వర్యంలో ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని ఎక్సేంజ్ సిఐ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలోని జిలుగుమాడు లో ఉన్న చేయూత మత్తు పదార్థాల నిరోధక కార్యాలయం వద్ద నుండి ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యన్ఐ మాట్లాడుతూమత్తు పదార్థాలు తీసుకోవటం ద్వారా ఆరోగ్యం చెడిపోవటమే కాకుండా కుటుంబ కలహాలు రావటానికి అవకాశం ఉందన్నారు. మీ పిల్లల బంగారు భవిష్యత్ కోసం వాటికి దూరంగా ఉండాలని సూచించారుమత్తు పదార్థాలు ఎవరైనా తీసుకున్నా, విక్రయించినా పీడీ యాక్ట్, జిల్లా బహిష్కరణ తదితర కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సేంజ్ ఎస్సై శర్వాణి, ఎస్సై చంద్రశేఖర్ కానిస్టేబుళ్లు ముస్తఫా రియాజ్ గోపి సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు: ఎస్ఐ ఎం సురేష్



ఎర్రుపాలెం జూన్ 26 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెం మత్తుపదార్థులు బానిసలు కావద్దని సోమవారం నాడు పోలీస్ స్టేషన్ నుండిప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని ఎర్రుపాలెం ఎస్ఐ ఎం సురేష్ అన్నారు. సోమవారం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ దగ్గర నుండి రింగ్ సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవటం ద్వారా ఆరోగ్యం చెడిపోవటమే కాకుండా కుటుంబ కలహాలు రావటానికి అవకాశం ఉందన్నారు. మీ పిల్లల బంగారు భవిష్యత్ కోసం వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు ఎవరైనా తీసుకున్నా, విక్రయించినా పీడీ యాక్ట్, జిల్లా బహిష్కరణ తదితర కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగిలి అప్పారావు, గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓజీ షూట్ పై లేటెస్ట్ అప్డేట్!




సాహొ చిత్రం తర్వాత యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ సుజీత్, టాలీవుడ్ స్టార్ హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా ఓజీ అనే గ్యాంగ్ స్టర్ డ్రామాను రూపొందిస్తున్నాడు. ఈ బిగ్గీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన అప్డేట్ ను మేకర్స్ తాజాగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. OG యొక్క 3 వ షెడ్యూల్ హైదరాబాద్‌లో పూర్తయిందని, దీనితో మొత్తం చిత్రంలో 50 శాతం చిత్రీకరించబడిందని మేకర్స్ ప్రకటించారు. తదుపరి షెడ్యూల్ వచ్చే నెలలో ప్రారంభం కానుంది. ప్రియాంక అరుల్ మోహన్, ఇమ్రాన్ హష్మీ, ప్రకాష్ రాజ్, శ్రీయా రెడ్డి, అర్జున్ దాస్, హరీష్ ఉత్తమన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని డివివి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై డివివి దానయ్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 2023లో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## ఇండియన్ 2 లో గెస్ట్ రోల్ ?




విజువల్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ భారతీయుడు 2. కాగా ఈ సినిమాలో ఓ అతిధి పాత్రలో ఓ ప్రముఖ హీరో కనిపించబోతునట్లు తెలుస్తోంది. క్లైమాక్స్ కి ముందు వచ్చే ఈ పాత్ర.. థియేటర్స్ లో ఫ్యాన్స్ విజిల్స్ వేసేలా ఉంటుందని.. ఓ నిమిషం పాటు స్క్రీన్స్ అదిరిపోతాయని తెలుస్తోంది. ఇంతకీ కమల్ హాసన్ సినిమాలో కనిపించబోతున్న ఆ అతిధి ఎవరో తెలియాల్సి ఉంది.ఐతే, ఈ అతిధి పాత్ర కేవలం రెండు సీన్లకు మాత్రమే పరిమితం అవుతుందట. కాగా ఇప్పటికే చాలా వరకు షూటింగ్ జరుపుకున్న 'భారతీయుడు 2'లో కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే రకుల్ ప్రీత్ సింగ్ కూడా మరో కీలక పాత్రలో నటిస్తోంది. ఇక భారతీయుడు 2 చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు నాటికి షూటింగ్ అంతా కంప్లీట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకి అనిరుద్ సంగీతం అందిస్తుండగా లైకా ప్రొడక్షన్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## 'సలార్' స్టార్ కి షూటింగ్ లో ప్రమాదం



మలయాళ స్టార్ నటుడు కమ్ డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఏడాదిలో ఈయన డజను సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉన్న విషయం తెల్సిందే. ఒక వైపు నటుడిగా అంతగా బిజీగా ఉండే పృథ్వీరాజ్ సుకుమార్ మరో వైపు దర్శకుడిగా కూడా వరుస సినిమాలు చేస్తూ భారీ విజయాలను సొంతం చేసుకుంటున్నాడు. కేవలం మలయాళ సినిమాల్లో మాత్రమే కాకుండా హిందీ మరియు ఇతర సౌత్ భాషల్లో కూడా పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న విషయం తెల్సిందే. ముఖ్యంగా ఈయన ప్రభాస్ హీరోగా.. కేజీఎఫ్ ఫిల్మ్ మేకర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న 'సలార్' సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతున్న విషయం తెల్సిందే.ముందు ముందు తెలుగు లో పృథ్వీరాజ్ సుకుమారన్ చాలా సినిమాల్లో నటించబోతున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. నటుడిగా ఎంతో బిజీగా ఉన్న పృథ్వీరాజ్ సుకుమార్ ఇటీవల మలయాళ చిత్రం 'విలాయత్ బుద్ధ' సినిమా షూటింగ్ సమయంలో బస్సు నుంచి కింద పడి ప్రమాదానికి గురయ్యాడట. విలాయత్ బుద్ధ సినిమా కోసం బస్సులో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ చేశారు. ఆ సమయంలోనే పృథ్వీరాజ్ సుకుమారన్ కింద పడ్డాడని... దాంతో ఆయన కాలుకు తీవ్ర గాయం అయినట్లుగా కూడా సమాచారం అందుతోంది. మలయాళ మీడియా వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం యాక్సిడెంట్ కు గురయిన పృథ్వీరాజ్ సుకుమారన్ కాలుకు సర్జరీ చేయడం జరిగిందని.. మినిమం మూడు నెలల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. పృథ్వీరాజ్ సుకుమార్ కాలుకి గాయం అవ్వడంతో ఆయన నటిస్తున్న అయిదు నుంచి ఆరు సినిమాల విడుదల తేదీల విషయంలో మార్పు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

సలార్ లో కూడా ఈయన షూటింగ్ పార్ట్ బ్యాలన్స్ ఉన్నట్లుగా సమాచారం అందుతోంది. దాన్ని ఎలా దర్శకుడు ప్రశాంత్ నీల్ బ్యాలెన్స్ చేస్తారో చూడాలి.

## రెబల్ స్టార్ రాయల్ ప్రభాస్..!



ఇటీవల ఆదిపురుష్ సినిమాతో ప్రభాస్ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా రిలీజ్ అయిన మొదటి నుంచి విమర్శలు వివదాలు తలెత్తాయి. దానితో అనుకున్నంత స్థాయిలో ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద ఫర్మామ్ చేయలేకపోతుంది. రోజురోజుకు కలెక్షన్లు తగ్గుతున్నాయి. ఇదిలా ఉంటే.. ప్రభాస్ సినిమాలు రిలీజ్ చేసేందుకు వరుసగా లైన్ లో పెట్టాడు.నాగ్ అశ్విన్ ప్రాజెక్ట్ కె ప్రశాంత్ నీల్ తో సలార్ సందీప్ రెడ్డితో స్పిరిట్... ఈ సినిమాలే కాకుండా మారుతి డైరెక్షన్ లో ఓ సినిమా చేస్తున్నాడు. అయితే మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాపై ఓ అప్డేట్ బయటకు వచ్చింది. హర్రర్ కామెడీ కాన్సెప్టుతో రాబోతున్న ఈ సినిమాకు రాజా డీలక్స్ అనే పేరు పెడుతున్నట్లు మొదటి నుంచి వార్తలు బయటకు వచ్చాయి. ఆ తర్వాత మరికొన్ని టైటిళ్లు కూడా తెరపైకి రాగా... అవేవి ఖరారు కాలేదని తెలుస్తోంది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ అప్డేట్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం.. ప్రభాస్ – మారుతి కాంబోలో వస్తున్న ఈ చిత్రానికి రాయల్ అనే టైటిల్ ను ఫిక్స్ చేశారని టాక్.ఇప్పటికే ఈ పేరును చిత్ర నిర్మాతలు ఫిలిం చాంబర్లో సైతం రిజిస్టర్ చేయించారని తెలిసింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వస్తుందని అంటున్నారు. ఇదే నిజం అయితే ప్రభాస్ రేంజ్ కు తగ్గట్లు ఈ సినిమా టైటిల్ బాగుంటుందని అంటున్నారు. ప్రభాస్ గతంలో రెబల్ పేరుతో సినిమా తీస్తే హిట్ కాలేదు. ఫ్యాన్స్ ను నిరాశ పరిచింది ఆ సినిమా. ఇప్పుడు రాయల్ సినిమా హిట్ కావాలని కోరుకుంటున్నారు.ప్రభాస్ ను రాయల్ గా చూడాలని ఆతృతగా ఉన్నారు ఫ్యాన్స్. ఇక ఈ సినిమా షూటింగ్ కూడా 60 శాతం పూర్తి అయిందని అంటున్నారు. ఇక ఈ చిత్రంలో నిధి అగర్వాల్ మాళవిక మోహనన్ రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు.ప్రభాస్ ను ఢీ కొట్టేందుకు బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఈ చిత్రం వచ్చే ఏడాది రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## రియల్ హీరో సిక్స్ ప్యాక్ వీడియో వైరల్



కరోనా సమయంలో వేలాది మందికి సహాయం చేసి రియల్ హీరోగా పేరు దక్కించుకున్న సోనూ సూద్ ఒక వైపు విలన్ గా నటిస్తూ మరో వైపు హీరోగా కూడా నటిస్తున్న విషయం తెల్సిందే. కెరీర్ ఆరంభించి చాలా సంవత్సరాలు అవుతున్నా కూడా సోనూ సూద్ ఎప్పటికప్పుడు బిజీగా ఉంటూనే ఉన్నాడు.రియల్ హీరో సోనూ సూద్ బిజీగా ఉండటానికి కారణం ఆయన ఫిజిక్ అనడంలో సందేహం లేదు. విలన్ రోల్ కు అయినా మరే పాత్రకు అయినా కూడా సోనూ సూద్ ఫిజిక్ బాగా సెట్ అవుతుంది. అందుకే ఆయన్ను చాలా మంది తమ సినిమాల్లో విలన్ గా నటింపజేసేందుకు ఆసక్తి చూపిస్తూ ఉంటారు అనడం లో సందేహం లేదు.తన ఫిజిక్ వల్ల వచ్చిన ఫాలోయింగ్ మరియు వస్తున్న ఆఫర్లను కంటిన్యూ చేసుకునేందుకు గాను సోనూసూద్ ఎప్పుడూ కూడా కష్టపడుతూనే ఉన్నాడు. తాజాగా మరోసారి సోనూ సూద్ సిక్స్ ప్యాక్ బాడీ లో కనిపించి అందరిని ఆశ్చర్యపర్చాడు. వయసు పెరుగుతున్నా కొద్ది ఫిజిక్ పై మరింత శ్రద్ద పెడుతున్నట్లుగా తెలుస్తోంది.తన ఫిట్ నెస్ ను ఎప్పటికప్పుడు నిరూపించుకుంటూనే ఉన్న సోనూసూద్ మరోసారి వావ్ అన్నట్లుగా తన బాడీని ఈ వర్కౌట్ వీడియోతో చూపించే ప్రయత్నం చేశాడు. స్టార్ హీరోలకు ఏమాత్రం తగ్గకుండా ఈయన ఫిజిక్ ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఎంతో మంది హీరోలతో పోల్చితే సోనూసూద్ ఫిజిక్ విషయంలో పది రెట్లు ముందు అంజలో ఉన్నాడు అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ రేంజ్ లో విలన్స్ కు ఫిజిక్ అవసరం లేదు.అయినా కూడా తన యొక్క వృత్తి పట్ల ఉన్న ఆసక్తి మరియు గౌరవం కారణంగా సోనూసూద్ రెగ్యులర్ వర్కౌట్స్ తో ఈ రేంజ్ లో సిక్స్ ప్యాక్ ను చేశాడంటూ అభిమానులు మాట్లాడుకుంటున్నారు.

## త్వరలో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా "అమిగోస్"

టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్ త్రిపాత్రాభినయం చేసిన మూవీ అమిగోస్. డైరెక్టర్ రాజేంద్ర రెడ్డి దర్శకత్వం లో తెరకెక్కిన ఈ చిత్రం లో అషిక రంగనాథ్ హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రం థియేటర్ల లో విడుదల అయ్యి ప్రేక్షకులను అలరించడం లో విఫలం అయ్యింది. బాక్సాఫీస్ వద్ద ఫెయిల్యూర్ గా నిలిచిన ఈ సినిమా ఇప్పుడు బుల్లితెర పై ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది.అమిగోస్ చిత్రం త్వరలో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా జెమిని టీవీ లో ప్రసారం కానుంది. త్వరలో ప్రీమియర్ డేట్ ఫిక్స్ కానుంది. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నిర్మించిన ఈ చిత్రానికి జిబ్రాన్ సంగీతం అందించారు. బుల్లితెర పై ఈ సినిమా ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.




Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువ్వకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989